


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 1 సంచిక : 113 పేజీలు : 8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : తాడేపల్లిగూడెం గురువారం 5 మార్చి 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE : 113 PAGES : 8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : THADEPALLI GUDEM THU 5 MARCH 2026 PRICE : 1/- RS

Simultaneously Published form : Thadepalligudem, Dr. B.R. Ambedkar Konasema Dist, Narasarao Peta,Bapatla,Visakhapatnam,Kakinada,Ongole, Kadapa,,SPSR Nellore, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur, Tirupati,Chittor,Kurnool,Anantapur



## మమ్మల్ని యుద్ధంలోకి లాగొద్దు

ట్రంప్ వార్నింగ్‌పై స్పెయిన్ ప్రధాని కామెంట్

- ఇరాన్‌పై యుద్ధం ప్రకటిస్తున్న వారి లక్ష్యాల్లో స్పష్టత లేదన్న పెడ్రో సాంచెజ్
- ఇలాంటి రక్తపాతాన్ని స్పెయిన్ ఎన్నడూ కోరుకోలేదని వ్యాఖ్య
- యుద్ధాన్ని ఆపాలని పలు దేశాలు తీర్మానాలు చేశాయన్న సాంచెజ్

- మిగతా2లో



## శ్రీలంక తీరంలో ఇరాన్ యుద్ధనౌకపై దాడి...? 101 మంది గల్లంతు...?

- శ్రీలంక తీరంలో మునిగిపోయిన ఇరాన్ నేవీ ఫ్రిగేట్ 'ఐరిస్ డెనా'
- వెంటనే స్పందించి 30 మందిని రక్షించిన శ్రీలంక నావికాదళం
- జలాంతర్గామి దాడి వల్లే నౌక మునిగిందని అనుమానాలు
- 101 మంది సిబ్బంది ఆచూకీ గల్లంతైందన్న వార్తలపై గందరగోళం

- మిగతా2లో

# వర్సిటీలను బంధుగణంతో నింపేసి భ్రష్టుపట్టించారు

- ప్రభుత్వ బడిలోని విద్యార్థిని సొంత బిడ్డలా భావించాలన్న నారా లోకేశ్
- జీవో 117తో గత పాలకులు విద్యావ్యవస్థను కుప్పకూల్చారని ఆగ్రహం
- యూనివర్సిటీల వీసీలుగా బంధువులు, అర్హత లేనివారేనని ఆరోపణలు
- టీచర్లను వైన్ షాపుల కాపలాకు వాడిన దుస్థితి గతానిది అంటూ విమర్శలు
- త్వరలో మెగా డీఎస్సీ తరహాలో అధ్యాపక పోస్టుల భర్తీ చేస్తామని ప్రకటన



**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్ విద్యావ్యవస్థను దేశానికే ఆదర్శంగా నిలిపేలా 'ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్'ను ప్రపంచానికి చాటుదామని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. శాసనసభలో విద్యాశాఖ బడ్జెట్ డిమాండ్ల ప్రతిపాదనల సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో విద్యారంగంలో జరిగిన విధ్వంసం, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం చేపడుతున్న సంస్కరణలను సవివరంగా వెల్లడించారు. రాజకీయాలకు అతీతంగా ప్రజాప్రతినిధులందరూ ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకుని, వాటి బలోపేతానికి కృషి చేయాలని కోరారు.

**గత పాలనలో విధ్వంసం - విద్యావ్యవస్థ కుదేలు**

గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో విద్యాశాఖలో కోలుకోలేని విధ్వంసం జరిగిందని లోకేశ్ తీవ్ర విమర్శలు చేశారు. అనాలోచితంగా తీసుకొచ్చిన జీవో 117 వల్ల ప్రభుత్వ పాఠశాలలు తీవ్రంగా నష్టపోయాయని, వ్యవస్థ మొత్తం కుప్పకూలిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఐదేళ్లలో ఏకంగా 10 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకు దూరమయ్యారని గణాంకాలతో సహా వివరించారు. డ్రాప్ బాక్సుల విధానాన్ని దుర్వినియోగం చేసి, సుమారు 3 లక్షల మంది పిల్లల పేర్లతో మధ్యాహ్న భోజనం, కిట్ల నిధులను డ్రా చేసుకున్నారని ఆరోపించారు. కేవలం నంబర్లను మేనేజ్ చేయడానికే గత పాలకులు పరిమితమయ్యారని మండిపడ్డారు.

**అధఃపాతాళానికి పడిపోయిన ప్రమాణాలు**

గత ప్రభుత్వ చర్యల వల్ల విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు (లెర్నింగ్ అవుట్ కమ్స్) దారుణంగా పడిపోయాయని మంత్రి తెలిపారు. 2018లో 5వ తరగతి పిల్లలు గ్రేడ్-2 తెలుగును 57 శాతం మంది అర్థం చేసుకోగలిగితే, గత ప్రభుత్వంలో అది 37 శాతానికి పడిపోయిందన్నారు. నేషనల్ ఎచీవ్ మెంట్ సర్వేలో 3వ తరగతి లాంగ్వేజ్ విభాగంలో ఏపీ 1వ ర్యాంకు నుంచి 27వ ర్యాంకుకు, మ్యాథ్స్ లో 5వ ర్యాంకు నుంచి 21వ ర్యాంకుకు పడిపోవడం గత పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. ఉపాధ్యాయులను వైన్ షాపుల వద్ద కాపలాకు పెట్టి అవమానించారని, ఐదేళ్లలో ఒక్క టీచర్ పోస్టు కూడా భర్తీ చేయలేదని లోకేశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

**సంస్కరణల బాటలో ప్రజాప్రభుత్వం**

కూటమి ప్రభుత్వం వచ్చాక విద్యాశాఖలో ప్రక్షాళన మొదలైందని లోకేశ్ తెలిపారు. జీవో 117 రద్దు చేసి, సింగిల్ టీచర్ విధానానికి

- మిగతా2లో

## యూనివర్సిటీల్లో బంధుగణం - అక్రమ నియామకాలు

విశ్వవిద్యాలయాలను గత ప్రభుత్వం రాజకీయ పునరావాస కేంద్రాలుగా మార్చిందని మంత్రి ధ్వజమెత్తారు. వర్సిటీల్లో ఫ్యాకల్టీ నియామకాలను గాలికొదిలేసి, వీసీలుగా బంధువులను, అర్హత లేనివారిని నియమించి భ్రష్టుపట్టించారని విమర్శించారు. ఏయూ వీసీగా ప్రసాదరెడ్డిని నియమించి విద్యార్థులను రోడ్లపై నిలబెట్టారని, అర్హత లేకపోయినా మాజీ సీఎం బంధువు సుందరవల్లిని ఎస్వీయూ రెక్టార్ గా, విక్రమ సింహపురి వర్సిటీ వీసీగా నియమించారని ఆరోపించారు. నిబంధనలకు విరుద్ధంగా శ్రీకాంత్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, సురేంద్రనాథ్ రెడ్డి వంటి బంధువర్గానికి పదవులు కట్టబెట్టారని పేర్లతో సహా బయటపెట్టారు. వర్సిటీల్లో విగ్రహాలు పెట్టి, ఫ్లెక్సీలు కట్టి పవిత్రతను దెబ్బతీశారన్నారు. అంతేకాకుండా రూ.4 వేల కోట్ల ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు పెట్టి వెళ్లిపోయారని తెలిపారు.

## చిత్తూరు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

పలమనేరు వద్ద లారీని ఢీకొన్న కారు

అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయిన ఐదుగురు

మృతుల్లో ముగ్గురు మహిళలు

మృతులు కర్ణాటకకు చెందిన వారిగా గుర్తింపు



**పెన్ పవర్ డెస్క్:**చిత్తూరు జిల్లా పలమనేరు సమీపంలో ఈ ఉదయం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం తీవ్ర విషాదాన్ని నింపింది. జాతీయ రహదారిపై అతివేగంగా వెళ్తున్న కారు, ముందు వెళ్తున్న లారీని వెనుక నుంచి బలంగా ఢీకొనడంతో ఈ ప్రమాదం సంభవించింది. ఈ భీకర సంఘటనలో కారులో ప్రయాణిస్తున్న ఐదుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మృతులలో ఇద్దరు పురుషులు, ముగ్గురు మహిళలు ఉన్నట్లు పోలీసులు ధ్రువీకరించారు. ప్రమాద ధాటికి కారు పూర్తిగా నుజ్జునుజ్జు అయిపోయింది. సమాచారం అందుకున్న వెంటనే పలమనేరు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతులంతా కర్ణాటక రాష్ట్రానికి చెందిన వారుగా ప్రాథమిక

- మిగతా2లో

## హైదరాబాద్ లో భారీగా కల్తీ నెయ్యి స్వాధీనం

- బంజారాహిల్స్ పరిధిలోని ఒక నివాస ప్రాంతంలో కల్తీ నెయ్యి దందా
- గుట్టును రట్టు చేసిన టాస్క్‌ఫోర్స్ పోలీసులు
- 460 కిలోల కల్తీ నెయ్యి స్వాధీనం



**పెన్ పవర్ డెస్క్:**హైదరాబాద్ నగర నడిబొడ్డున సాగుతున్న కల్తీ నెయ్యి దందా గుట్టును టాస్క్‌ఫోర్స్ పోలీ సులు రట్టు చేశారు. బంజారాహిల్స్ పరిధి లోని ఒక నివాస ప్రాంతంలో గుట్టుచప్పుడు

- మిగతా2లో



## టెహ్రాన్ సమీపంలో భూగర్భ స్థావరంలో అణుప్రాజెక్టును ధ్వంసం చేశాం

- రహస్య భూగర్భ అణు ప్రాజెక్టును ధ్వంసం చేసినట్లు ఐడీఎఫ్ వెల్లడి
- ఇక్కడ శాస్త్రవేత్తలు రహస్యంగా పని చేస్తున్నట్లు సమాచారం అందిందని వెల్లడి
- పక్కా సమాచారంతో దాడి చేశామన్న ఇజ్రాయెల్ రక్షణ దళం

**పెన్ పవర్ డెస్క్:**ఇరాన్‌లోని రహస్య భూగర్భ అణు ప్రాజెక్టును ధ్వంసం చేశామని ఇజ్రాయెల్ రక్షణ దళం (ఐడీఎఫ్) ప్రకటించింది. రాజధాని టెహ్రాన్ సరిహద్దుల్లోని మింజాదేహైలో రహస్యంగా ఏర్పాటు చేసిన ఈ అణు ప్రాజెక్టుపై దాడి చేసినట్లు ఐడీఎఫ్ అధికార ప్రతినిధి డెఫ్రిన్ వెల్లడించారు. ఇక్కడ శాస్త్రవేత్తలు రహస్యంగా పనిచేస్తున్నట్లు సమాచారం అందిందని, దీనితో దాడి జరిపినట్లు ఐడీఎఫ్ తెలిపారు. 2025లో అమెరికా దాడుల తర్వాత ఇరాన్ తన అణు కార్యక్రమాన్ని ఇక్కడకు మళ్లించిందని వెల్లడించారు. గత ఏడాది జూన్ నెలలో ఇరాన్‌పై 'ఆపరేషన్ రైజింగ్ లయన్' పేరుతో 12 రోజుల పాటు దాడులు చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఆ రోజు దాడికి ఉపయోగించిన మందుగుండు సామాగ్రి కంటే ఈ నాలుగు రోజుల్లో ఉపయోగించిందే ఎక్కువ అని తెలిపారు. గతంలోనే ఇరాన్ అణుస్థావరాలపై తాము దాడులు చేశామని డెఫ్రిన్ తెలిపారు.

- మిగతా2లో




## రెండు కీలక బిల్లులకు ఆమోదం తెలిపిన ఏపీ శాసనమండలి

- అసైన్డ్ భూముల బిల్లు.. గ్రామ, వార్డు సచివాలయాల బిల్లులకు ఆమోదం
- అసైన్డ్ భూములను క్లీన్ ఎనర్జీ ప్రాజెక్టులకు లీజుకు ఇచ్చే అవకాశం
- గ్రామ, వార్డు సచివాలయాల పేరు మార్పు

- మిగతా2లో

## ఇరాన్ కొత్త సుప్రీం లీడర్‌గా మట్నజ్తబా ఖమేనీ..

**పెన్ పవర్ డెస్క్:**ఇరాన్ రాజకీయాల్లో అనూ హ్య మార్పు లు చోటుచేసు కుంటున్నాయి. ప్రస్తుత పరిస్థితుల్లో ఇరాన్ కొత్త సుప్రీం లీడర్‌గా అలీ ఖమేనీ



- మిగతా2లో

# హిందుత్వం గురించి మాట్లాడే అర్హత జగన్‌కు లేదు



- నీ జీవితంలో నీ భార్యతో కలిసి తిరుమలకు రాలేవు.. ఎందుకంటే!: జగన్‌పై బీఆర్ నాయుడు ఫైర్
- అన్యమతస్తుల తొలగింపు నిర్ణయంతోనే తనపై కుట్రలు చేస్తున్నారని ఆరోపణ
- జగన్ భార్యతో కలిసి తిరుమలకు వస్తేనే జనం నమ్ముతారని స్పష్టీకరణ

- మిగతా2లో

## వచ్చే ఎన్నికల్లో 70కి పైగా సీట్లు కావాలి.. 21 ఇస్తే ఒప్పుకోం

- వచ్చే ఎన్నికల్లో 70కి పైగా స్థానాల్లో పోటీ చేయడం ఖాయమని జనసేన నేత కిరణ్ రాయల్ వెల్లడి
- 21 సీట్లతో సరిపెట్టుకునే ప్రసక్తే లేదని స్పష్టీకరణ
- పవన్ కల్యాణ్ లేకుంటే కూటమి అధికారంలోకి వచ్చేది కాదని వ్యాఖ్య
- చంద్రబాబు జైల్లో ఉన్నప్పుడు పవనే టీడీపీకి అండగా నిలిచారన్న కిరణ్ రాయల్



- మిగతా2లో

## ఎడిటర్ వ్యూ

# ఈ బాణాసంచా మేధం ఇంకా ఎన్నాళ్లు?

ఇటీవల వేట్లపాలెంలో చోటుచేసుకున్న భారీ బాణసంచా పేలుడు మరోసారి మనలను ఆలోచనలో పడేసింది. ఆనందానికి ప్రతీకగా నిలిచే బాణసంచా వెనుక ఎంతటి ప్రమాదం దాగి ఉందో ఈ ఘటన ఘోరంగా గుర్తు చేసింది. ఉదయం ఇంటి నుంచి బయలుదేరిన కార్మికులు సాయంత్రం సురక్షితంగా తిరిగి వస్తారని ఎదురు చూసిన కుటుంబాలకు అందింది మాత్రం కన్నీటి వార్త. బాణసంచా పరిశ్రమ గ్రామీణ ప్రాంతాల్లో వేలాది కుటుంబాలకు జీవనాధారం. పరిమిత ఉపాధి అవకాశాలున్న ప్రాంతాల్లో రోజువారీ ఆదాయం కోసం ప్రజలు ఈ రంగాన్ని ఆశ్రయించడం సహజం. వ్యవసాయం సీజనల్‌గా ఉండడం, ప్రత్యామ్నాయ పరిశ్రమల కొరత, అప్పుల భారాలు.. ఇవన్నీ కలిసి కార్మికులను ప్రమాదం తెలిసినా అదే పనిలో కొనసాగించేలా చేస్తున్నాయి. జీవనోపాధి అవసరం ముందు భద్రత తరచూ వెనుకబడిపోతోంది. ఇలాంటి ప్రమాదాలు కొత్తవి కావు. తమిళనాడులోని శివకాశి, విరుదునగర్ ప్రాంతాల్లో గతంలో జరిగిన వరుస బాణసంచా పేలుళ్లు ఇదే వాస్తవాన్ని పలుమార్లు మన ముందుంచాయి. ప్రతి ప్రమాదం తర్వాత కఠిన చర్యల హామీలు వినిపిస్తాయి. విచారణలు జరుగుతాయి. బాధ్యులపై కేసులు నమోదవుతాయి. కానీ కొంతకాలం గడిచాక వ్యవస్థ మళ్లీ అలసత్వంలోకి జారిపోతుంది. ఫలితంగా మరో ప్రమాదం, మరో విషాదం. ప్రశ్న ఒకటే.. నేర్చుకున్న పాఠం ఎక్కడ? ముడి పదార్థాల నిల్వ పరిమితి, తయారీ ప్రక్రియలను వేర్వేరు యూనిట్లుగా విభజించడం, అగ్నిమాపక పరికరాల ఏర్పాటు, కార్మికుల సంఖ్యపై నియంత్రణ ఇవన్నీ చట్టాలలో స్పష్టంగా ఉన్నాయి. కానీ అమలు దశలోనే లోపాలు కనిపిస్తున్నాయి. కొందరు యజమానులు లాభాల కోసం అనుమతించిన పరిమితికి మించి రసాయనాలు నిల్వ చేయడం, ఒకే గదిలో అధిక సంఖ్యలో కార్మికులను పని చేయించడం, శిక్షణ లేకుండా కొత్త కార్మికులను నియమించడం, రక్షణ పరికరాల లోపం.. ఇవన్నీ ప్రమాదాలకు దారితీసే అంశాలే. ప్రభుత్వం తన బాధ్యతను మరింత కఠినంగా నిర్వర్తిం చాల్సిన సమయం ఇది. ఆకస్మిక తనిఖీలు క్రమం తప్పకుండా జరగాలి. ఉల్లంఘనలపై భారీ జరిమానాలు విధించాలి. అవసరమైతే లైసెన్సులు రద్దు చేయాలి. తనిఖీలను డిజిటల్ పద్ధతిలో పారదర్శకంగా నిర్వహించాలి. ప్రమాదం జరిగిన తర్వాత స్పందించడం సరిపోదు. ప్రమాదం జరగకుండా నిరోధించడమే నిజమైన పాలన. పరిశ్రమ యజమానులు కూడా ఆత్మపరిశీలన చేసుకోవాలి. భద్రతా పరికరాలు, శిక్షణ, మౌలిక సదుపాయాలు ఖర్చు కాదు.. బాధ్యత! యాంటీ-స్టాటిక్ దుస్తులు, గ్లౌవ్స్, మాస్కులు, కంటి రక్షణ పరికరాలు తప్పనిసరిగా వినియోగంలో ఉండాలి. ప్రతి యూనిట్‌లో అగ్నిమాపక పరికరాలు, స్పష్టమైన అత్యవసర నిష్క్రమణ మార్గాలు ఉండాలి. లాభాల కోసం భద్రతను పక్కన పెట్టడం తాత్కాలిక లాభం కావచ్చు. కానీ అది శాశ్వత నష్టం. ప్రమాదకర దశల్లో మానవ జోక్యాన్ని తగ్గించడం అత్యవసరం. రసాయనాల మిశ్రమం, ప్యాకింగ్ వంటి సున్నిత దశల్లో ఆటోమేటెడ్ యంత్రాలను వినియోగించడం ద్వారా ప్రమాద అవకాశాలు తగ్గించవచ్చు. ఉష్ణోగ్రత, తేమ, వాయు ఒత్తిడి మార్పులను గుర్తించే సెన్సర్ వ్యవస్థలు అమలు చేస్తే ముందస్తు హెచ్చరికలు అందుతాయి. ప్రమాదం జరిగిన తర్వాత ఇచ్చే పరిహారం తాత్కాలిక ఉపశమనం మాత్రమే. అభివృద్ధి అంటే కేవలం ఉత్పత్తి,?ఆర్థిక గణాంకాలు పెరగడం కాదు. ప్రతి కార్మికుడు సురక్షితంగా ఇంటికి చేరుకోవడం కూడా ముఖ్యమైనది. ప్రాణ భద్రత లేకుండా అభివృద్ధి అనే మాట ఖాళీ నినాదంగా మారిపోతుంది. వేట్లపాలెం ఘటన మరోసారి మనకు హెచ్చరిక ఇచ్చింది. ఈసారి అయినా మార్పు తీసుకురాగలమా లేక మరో ప్రమాదం కోసం వేచి చూస్తామా? వెలుగులు ఆనందానికి ప్రతీకలు కావాలి. కానీ ఆ వెలుగుల వెనుక కార్మికుల ఇళ్లలో శాశ్వత చీకట్లు మిగలకూడదు. నరాల బిగువుతో ప్రపంచాన్ని నిలబెట్టే శ్రమజీవి ప్రాణమే నిజమైన సంపద. ఆ ప్రాణాన్ని కాపాడే విధానాలే నిజమైన అభివృద్ధి మార్గం.

# హిందుత్వం గురించి మాట్లాడే అర్హత జగన్‌కు లేదు

వైసీపీ అధినేత జగన్ పై తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఛైర్మన్ బీఆర్ నాయుడు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఇటీవల చోటుచేసుకున్న పరిణామాల నేపథ్యంలో సోషల్ మీడియా వేదికగా ఆయన జగన్‌ను ప్రశ్నిస్తూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. హిందుత్వం గురించి గానీ, శ్రీవారి గురించి గానీ మాట్లాడే నైతిక అర్హత జగన్‌కు లేదని ఆయన స్పష్టం చేశారు. ఇది జగమెరిగిన సత్యం అంటూ ఈ మేరకు ట్వీట్ చేశారు."హిందుత్వం గురించి మాట్లాడే అర్హత నీకు లేదు. దేవదేవుడు శ్రీ వేంకటేశ్వర స్వామి వారి గురించి నువ్వు మాట్లాడతావా జగన్..? ఆయన పేరు ఉచ్చరించే అర్హత, నైతికత నీకుందా? హిందూ వ్యతిరేకి అయిన నువ్వు సీఎంగా ఉన్నావనే కదా నీ అనుచరులకి ధైర్యం..! అందుకే వైవీ సుబ్బారెడ్డి, భూమన కరుణాకరరెడ్డి రెచ్చిపోయి హిందూ మత ఔన్నత్యాన్ని మంటగలిపారు. ఒక పథకం ప్రకారం తిరుమల కొండపై యథేచ్ఛగా అన్యమత ప్రచారం చేశారు.

అన్యమతస్తుడవైన నువ్వు ఇప్పటివరకు దేవదేవునిపై విశ్వాసం ఉందని డిక్లరేషన్ ఎందుకు ఇవ్వలేదు? సీఎంగా ఉండగా నీ భార్యతో కలిసి గుడికి వచ్చి పట్టు వస్త్రాలిచ్చావా?... రాలేదే! నీ జీవితంలో నీ భార్యతో కలిసి తిరుమలకు రాలేవు.. ఎందుకంటే మీ ఇద్దరూ నమ్మేది ఏసుప్రభువునే కానీ, శ్రీ వేంకటేశ్వర స్వామిని కాదు కాబట్టి... ఇది ఒప్పుకో జగన్! నేను ఛైర్మన్ అయ్యాక ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనల మేరకు టీటీడీని ప్రక్షాళన చేస్తున్నాం. నీ అండతో నీ బాబాయ్, భూమన చేసిన అవినీతి, అక్రమాలు బయట పడుతున్నాయనే నీ బాధంతా! టీటీడీలో అన్యమతస్తులు ఉండరాదని నేను నిర్ణయం తీసుకున్న నాడే నాపై పథకం ప్రకారం కుట్రలు ప్రారంభించావు. అందులో భాగంగానే కదా నాపై

డీప్ ఫేక్ వీడియోలు సృష్టించి తిరుమల ప్రతిష్ఠ దెబ్బతీయాలని చూశావు. శ్రీ వేంకటేశ్వర స్వామిని ఇంటిదైవంగా పూజించే చంద్రబాబుకు దేవదేవునిపై భక్తి లేదంటావా?చంద్రబాబు భార్యతో తిరుమలకు వస్తారు. నువ్వు హిందువువే అయితే భార్యతో తిరుమలకు రా...! అప్పుడు నిన్ను నమ్ముతారు. కానీ నువ్వు సతీసమేతంగా రాలేవు... నిన్ను ఎవ్వరూ నమ్మరు జగన్!" అంటూ బీఆర్ నాయుడు నిప్పులు చెరిగారు.

# వర్సిటీలను బంధుగణంతో నింపేసి భ్రష్టుపట్టించారు

- మొదటి పేజీ తరువాయి

స్వస్తి పలికామన్నారు. కేవలం 150 రోజుల్లోనే మెగా డీఎస్సీ నిర్వహించి 16 వేల పోస్టుల భర్తీ చేపట్టామని గుర్తుచేశారు. మరోవైపు యూనివర్సిటీల్లోని న్యాయపరమైన చిక్కులను 90 రోజుల్లో తొలగించి, త్వరలోనే అధ్యాపక పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇస్తామని ప్రకటించారు. స్కూల్ కిట్స్, చిక్కీ, గుడ్ల సరఫరాలో అవినీతిని అరికట్టి రూ.1,000 కోట్లు ఆదా చేస్తున్నామని, ఈ నిధులను విద్యార్థుల సంక్షేమమేకే వెచ్చిస్తామని స్పష్టం చేశారు.

**ఎమ్మెల్యేలకు పిలుపు - టెక్నాలజీ వినియోగం**

ప్రతి ఎమ్మెల్యే తమ పరిధిలోని రెండు పాఠశాలలను దత్తత తీసుకోవాలని, ప్రతి వారం స్కూళ్లను సందర్శించి ఫీడ్ బ్యాక్ ఇవ్వాలని మంత్రి కోరారు. పిల్లల్లో 'పాసివ్ లెర్నింగ్' నుంచి 'యాక్టివ్ లెర్నింగ్' వైపు మార్పు తెచ్చేందుకు 'క్లిక్కర్ టెక్నాలజీ'ని ప్రవేశపెడుతున్నట్లు వెల్లడించారు. అమరావతిలో ప్రపంచస్థాయి సెంట్రల్ లైబ్రరీని ఏర్పాటు చేస్తున్నామని, ఇందుకోసం శోభా రియాలిటీ సంస్థ రూ.100 కోట్లు విరాళం అందించిందని సభకు తెలిపారు. చాగంటి కోటేశ్వరరావు గారి సలహాలతో పిల్లల్లో నైతిక విలువలు పెంచేలా చర్యలు తీసుకుంటున్నామని, అందరం కలిసి ఏపీని విద్యాహబ్‌గా మారుద్దామని మంత్రి లోకేశ్ ఆకాంక్షించారు.

# వచ్చే ఎన్నికల్లో 70కి పైగా సీట్లు కావాలి.. 21 ఇస్తే ఒప్పుకోం

ఏపీ రాజకీయాల్లో జనసేన తిరుపతి నియోజకవర్గ ఇంఛార్జి కిరణ్ రాయల్ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ 70కి పైగా స్థానాల్లో పోటీ చేయడం ఖాయమని, కేవలం 21 సీట్లు ఇస్తామంటే అంగీకరించే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. ఇటీవల ఓ యూట్యూబ్ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. 2024 ఎన్నికలతో పోలిస్తే జనసేన పార్టీ బలం గణనీయంగా పెరిగిందని, భవిష్యత్తులో సీట్ల సర్దుబాటులో ఈ విషయాన్ని పరిగణనలోకి తీసుకోవాలని ఆయన పరోక్షంగా మిత్రపక్షాలకు సూచించారు.జనసేన అధినేత పవన్ కల్యాణ్ వల్లే ఏపీలో ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చిందని కిరణ్ రాయల్ అన్నారు. "పవన్ కల్యాణ్ లేకపోతే టీడీపీ ఎన్నికల బరిలో నిలబడటమే కష్టమయ్యేది. ఈ విషయంలో టీడీపీ నేతలకు నేను సవాల్ విసురుతున్నా" అని వ్యాఖ్యానించారు. రాజమండ్రి జైలులో చంద్రబాబు ఉన్నప్పుడు టీడీపీ శ్రేణులు దిక్కుతోచని స్థితిలో ఉంటే, పవన్ ముందుకొచ్చి కూటమి ఏర్పాటు చేసి వారికి ధైర్యం ఇచ్చారని గుర్తుచేశారు. ఆ క్లిష్ట సమయంలో పవన్ చూపిన చొరవ వల్లే కూటమి విజయం సాధించిందని, ప్రజలు పవన్ కల్యాణ్‌ను నమ్మి ఓట్లు వేశారని అభిప్రాయపడ్డారు.గత ఎన్నికల్లో తాను పోటీ చేయకపోవడానికి గల కారణాలను కూడా కిరణ్ రాయల్ వివరించారు. రాజకీయాల్లో ప్రజాబలంతో పాటు ఆర్థిక బలం కూడా అవసరమని, ఆ సమయంలో ఆర్థికంగా బలంగా లేకపోవడం వల్లే పోటీకి దూరంగా ఉన్నానని తెలిపారు. తిరుపతిలో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాస్, హరిప్రసాద్‌తో తనకు విభేదాలు ఉన్నాయనే ప్రచారాన్ని ఆయన ఖండించారు. తామంతా పవన్ నాయకత్వంలో

జనసేన పార్టీ బలోపేతం కోసమే పనిచేస్తున్నామని స్పష్టం చేశారు.2024 ఎన్నికల్లో టీడీపీ-జనసేన-బీజేపీ కూటమిగా పోటీ చేశాయి. జనసేన పోటీ చేసిన 21 అసెంబ్లీ, 2 లోక్‌సభ స్థానాల్లోనూ 100 శాతం స్ట్రైక్ రేట్‌తో చారిత్రక విజయం సాధించింది. ప్రస్తుతం పవన్ కల్యాణ్ ఉప ముఖ్యమంత్రిగా, నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేశ్ మంత్రులుగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.

# ఇరాన్ కొత్త సుప్రీం లీడర్‌గా మట్నజ్తబా ఖమేనీ..

- మొదటి పేజీ తరువాయి

కుమారుడు మట్నజ్తబా ఖమేనీ(56) బాధ్యతలు చేపట్టనున్నట్లు వార్తలు వస్తున్నాయి. అమెరికా-ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో అలీ ఖమేనీ మరణించటంతో 'అసెంబ్లీ ఆఫ్ ఎక్స్‌పర్ట్స్' మట్నజ్తబాను ఎంపిక చేసినట్లు కొత్త అధినేతగా.మట్నజ్తబా ఖమేనీ కేవలం రాజకీయ వారసుడిగానే కాకుండా.. భారీ స్థాయిలో ఆర్థిక సామ్రాజ్యాన్ని కూడా నడుపుతున్నట్లు తెలుస్తోంది. ఆయన అధికారికంగా ఎటువంటి ప్రభుత్వ పదవిలో లేనప్పటికీ.. తెరవెనుక వేల కోట్ల రూపాయల పెట్టుబడులను కలిగి ఉన్నట్లు తెలుస్తోంది. మట్నజ్తబాకు ప్రపంచవ్యాప్తంగా భారీ రియల్ ఎస్టేట్ సామ్రాజ్యం ఉంది. ముఖ్యంగా పాశ్చాత్య దేశాల మార్కెట్లలో బిలియన్ల కొద్దీ డాలర్లను ఆయన మళ్లించినట్లు ఆరోపణలు ఉన్నాయి. అలాగే బ్రిటన్‌లో మట్నజ్తబాకు అత్యంత ఖరీదైన విలాసవంతమైన భవనం ఉందని, దీని విలువ సుమారు సుమారు రూ.1,150 కోట్లకు పైమాటేనని సమాచారం.అలాగే స్విట్జర్లాండ్ బ్యాంకుల్లో ఆయనకు భారీగా రహస్య ఖాతాలు ఉన్నట్లు అంతర్జాతీయ దర్యాప్తు సంస్థలు అనుమానిస్తున్నాయి. ఇరాన్ నిధులను అక్రమంగా విదేశాలకు తరలించారనే ఆరోపణలతో 2019లో అమెరికా ఆయనపై ఆంక్షలు కూడా విధించిన సంగతి తెలిసిందే. ఇరాన్ రెవల్యూషనరీ గార్డ్స్ (×=+జ)తో మట్నజ్తబాకు ఉన్న సన్నిహిత సంబంధాలు ఆయన ఆర్థిక బలాన్ని మరింత పెంచాయి. ఇరాన్‌లోని కీలక పరిశ్రమలు, క్రూడ్ ఆయిల్ బిజినెస్, విదేశీ పెట్టుబడులపై ఆయనకు పట్టు ఉందని నిపుణులు చెబుతున్నారు. ట్రాన్స్‌పరెన్సీ ఇంటర్నేషనల్ వంటి సంస్థలు మట్నజ్తబా పెట్టుబడులను తీవ్రంగా విమర్శిస్తున్నాయి. అణచివేత ధోరణి ఉన్న పాలకుల అనుచరులు తమ దేశాల్లోని ప్రాపర్టీ మార్కెట్‌ను 'సేఫ్ డిపాజిట్ బాక్స్'గా వాడుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.ఇరాన్ సంప్రదాయం ప్రకారం తండ్రి తర్వాత కుమారుడు సుప్రీం లీడర్ కావడం అనేది కొంత వ్యతిరేకతకు దారితీసే అవకాశం ఉన్నప్పటికీ.. ప్రస్తుత క్లిష్ట పరిస్థితుల్లో ×=+జ సపోర్ట్ తో ఆయన అధికారం చేపడుతున్నట్లు కనిపిస్తోంది. మట్నజ్తబా భార్య జహ్రా హద్దాద్-అడెల్ కూడా ఇటీవలి దాడుల్లో మరణించారు. ఈ అనిశ్చితి మధ్య మట్నజ్తబా ఖమేనీ ఆస్తులు, ఆయన ఆర్థిక మూలాల గురించి ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశమయ్యాయి.

# రెండు కీలక బిల్లులకు ఆమోదం తెలిపిన ఏపీ శాసనమండలి

ఆంధ్రప్రదేశ్ శాసనమండలి రెండు కీలకమైన బిల్లులకు ఆమోదం తెలిపింది. అసైన్డ్ భూముల చట్ట సవరణ బిల్లు, ఏపీ గ్రామ, వార్డు సచివాలయాల పునర్వ్యవస్థీకరణ బిల్లులను మండలి ఆమోదించింది.

**అసైన్డ్ భూముల సవరణ బిల్లు - 2026**

మంత్రి అనగాని సత్యప్రసాద్ సభలో వివరించిన ప్రకారం, ఈ సవరణ ద్వారా ప్రభుత్వం కేటాయించిన అసైన్డ్ భూములను క్లీన్ ఎనర్జీ ప్రాజెక్టులకు (సౌర, పవన విద్యుత్ వంటివి) లీజుకు ఇచ్చే అవకాశం లభిస్తుంది. బంజరు లేదా చౌడు భూములుగా ఉండి సాగుకు పనికిరాని అసైన్డ్ భూములకు ఈ లీజు ద్వారా భరోసా లభిస్తుంది. ఎకరాకు ఏడాదికి రూ. 31 వేల లీజు ఇవ్వాలని నిర్ణయించారు. ప్రతి రెండేళ్లకు లీజు మొత్తాన్ని 5 శాతం మేర పెంచుతూ చట్టంలో సవరణ చేశారు.అసైనీదారుల పూర్తి అనుమతితోనే భూములు తీసుకుంటారు. ట్రై-పార్టీ అగ్రిమెంట్ (త్రిపక్ష ఒప్పందం) ద్వారా లబ్ధిదారులకు పూర్తి రక్షణ కల్పిస్తారు. ఈ చట్టంతో రాష్ట్రంలో సుమారు రూ. 10 లక్షల కోట్ల విలువైన క్లీన్ ఎనర్జీ ప్రాజెక్టులు వచ్చే అవకాశం ఉంది. దీనివల్ల 7.5 లక్షల మందికి ఉపాధి లభిస్తుందని అంచనా.

**గ్రామ, వార్డు సచివాలయాల సవరణ బిల్లు - 2026**

గ్రామ వార్డు స్థాయి పాలనలో మార్పులు తీసుకువస్తూ ఈ బిల్లును ఆమోదించారు. ప్రస్తుతం ఉన్న గ్రామ, వార్డు సచివాలయాలను ఇకపై 'స్వర్ణ గ్రామం' మరియు 'స్వర్ణ వార్డు' సచివాలయాలుగా పిలుస్తారు.

గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపిస్తూ, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడమే ఈ మార్పు వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశ్యం.

# చిత్తూరు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

- మొదటి పేజీ తరువాయి

దర్యాప్తులో తేలింది. డ్రైవర్ నియంత్రణ కోల్పోవడం వల్లే ఈ ఘోరం జరిగినట్లు పోలీసులు భావిస్తున్నారు. ప్రస్తుతం మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. మృతుల పూర్తి వివరాల కోసం కర్ణాటక పోలీసులతో కూడా సంప్రదింపులు జరుపుతున్నారు.

# హైదరాబాద్ లో భారీగా కల్తీ నెయ్యి స్వాధీనం

- మొదటి పేజీ తరువాయి

కాకుండా జరుగుతున్న ఈ వ్యవహారంపై అధికారులు మెరుపు దాడులు నిర్వహించారు.

ఈ దాడుల్లో పోలీసులు సుమారు 460 కిలోల కల్తీ నెయ్యిని స్వాధీనం చేసుకున్నారు. దీని మార్కెట్ విలువ సుమారు రూ. 18.26 లక్షల వరకు ఉంటుందని అధికారులు అంచనా వేశారు. ప్రముఖ బ్రాండ్ల పేర్లతో ఉన్న నకిలీ ప్యాకెట్లు, సీళ్లు, ప్యాకేజింగ్ యంత్రాలను పోలీసులు సీజ్ చేశారు. వినియోగదారులను మోసం చేసేలా ఈ ప్యాకేజింగ్ చేస్తున్నట్లు గుర్తించారు. తక్కువ ధరకు వచ్చే నూనెలు, రసాయనాలు కలిపి ఈ నెయ్యిని తయారు చేస్తున్నట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలింది. స్వాధీనం చేసుకున్న నెయ్యి నమూనాలను ల్యాబ్ పరీక్షల కోసం పంపిన అధికారులు, నిందితులపై కేసులు నమోదు చేసి దర్యాప్తు ముమ్మరం చేశారు.

# టెహ్రాన్ సమీపంలో భూగర్భ స్థావరంలో అణుప్రాజెక్టును ధ్వంసం చేశాం

- మొదటి పేజీ తరువాయి

అయినప్పటికీ ఆ దేశం అణు కార్యకలాపాలను ఆపలేదని అన్నారు. అణ్వాయుధాలను టెహ్రాన్ శివార్లలోని రహస్య భూగర్భ స్థావరంలో భద్రపరిచిందని, దీనికి సంబంధించి తమకు కచ్చితమైన సమాచారం రావడంతో ఆ ప్రాంతాన్ని లక్ష్యంగా చేసుకున్నామని డెఫ్రిన్ వెల్లడించారు.

## మమ్మల్ని యుద్ధంలోకి లాగొద్దు

మధ్యప్రాచ్యంలో ముదురుతున్న యుద్ధ సెగలు ఇప్పుడు అంతర్జాతీయ దౌత్య యుద్ధానికి దారితీస్తున్నాయి. మరో యుద్ధంలోకి తమ దేశాన్ని లాగవద్దని, శాంతిని కోరుకుంటున్నందుకు తమపై ఆంక్షలు విధించడం సరికాదని స్పెయిన్ ప్రధాని పెడ్రో సాంచెజ్ స్పష్టం చేశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పెయిన్‌తో వాణిజ్య సంబంధాలను తెంచుకుంటామని హెచ్చరించిన నేపథ్యంలో, సాంచెజ్ ఈరోజు జాతిని ఉద్దేశించి ప్రసంగిస్తూ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు.ఇరాన్‌పై యుద్ధం ప్రకటిస్తున్న వారి లక్ష్యాల్లో స్పష్టత లేదని, స్పెయిన్ ఎన్నడూ ఇలాంటి రక్తపాతాన్ని కోరుకోలేదని ఆయన పేర్కొన్నారు. అమెరికా, ఇజ్రాయెల్, ఇరాన్ దేశాలు యుద్ధాన్ని ఆపాలని పలు దేశాలు చేసిన తీర్మానాల తర్వాతే తాము ఈ డిమాండ్ చేస్తున్నామని గుర్తుచేశారు. ఒక దేశం చేసే చట్టవిరుద్ధమైన చర్యలకు మరో దేశం అదే స్థాయిలో స్పందించడం వల్ల మానవాళికి భారీ విపత్తులు తప్పవని ఆయన హెచ్చరించారు.

# శ్రీలంక తీరంలో ఇరాన్ యుద్ధనౌకపై దాడి...? 101 మంది గల్లంతు...?

శ్రీలంక సముద్ర జలాల్లో బుధవారం ఉదయం కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇరాన్ కు చెందిన 'ఐరిస్ డెనా' (×=×ూ ణవఋ) అనే యుద్ధనౌక (ఫ్రిగేట్) గాలే తీరానికి సమీపంలో మునిగిపోయింది. ఈ ప్రమాద సమయంలో శ్రీలంక నావికాదళం వేగంగా స్పందించి సుమారు 30 మంది సిబ్బందిని ప్రాణాలతో రక్షించింది. ఈ విషయాన్ని శ్రీలంక విదేశాంగ మంత్రి విజిత హెరత్ పార్లమెంట్‌లో అధికారికంగా ప్రకటించారు.బుధవారం తెల్లవారుజామున సుమారు 6 గంటల సమయంలో ఈ నౌక నుంచి ప్రమాద సంకేతాలు (ణఆర్‌తీవంం ఝశ్రీశ్రీ) అందాయని శ్రీలంక రక్షణ శాఖ తెలిపింది. వెంటనే అప్రమత్తమైన నావికాదళం రెండు నౌకలు, ఒక విమానాన్ని ఘటనా స్థలానికి పంపి సహాయక చర్యలు చేపట్టింది. రక్షించిన వారిలో గాయపడిన వారిని గాలేలోని నేషనల్ ఆసుపత్రికి తరలించారు. కాగా, రక్షించిన వారిలో ఒకరు మరణించగా, మరొకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ఈ నౌకలో మొత్తం 180 మంది సిబ్బంది ఉన్నట్లు తెలుస్తోంది.అయితే, ప్రాణనష్టం విషయంలో భిన్న కథనాలు వినిపిస్తున్నాయి. సముద్ర గర్భం నుంచి జరిగిన దాడి (సబ్‌మెరైన్ అటాక్) వల్లే నౌక మునిగిపోయిందని, దాదాపు 101 మంది ఆచూకీ గల్లంతైందని రాయిటర్స్ వార్తా సంస్థ పేర్కొంది. కానీ, శ్రీలంక నావికాదళ ప్రతినిధి మాత్రం భారీ సంఖ్యలో సిబ్బంది గల్లంతయ్యారన్న వార్తలను ఖండించారు. ప్రస్తుతం 32 మందిని రక్షించామని, మిగిలిన వివరాలు ఇప్పుడే చెప్పలేమని స్పష్టం చేశారు. ఈ దాడికి ఎవరు కారణమనే విషయంపై ఇంకా స్పష్టత రాలేదు. యుద్ధం జరుగుతున్న వేళ ఈ ఘటన చోటుచేసుకోవడం ప్రాధాన్యత సంతరించుకుంది.

# కల్తీ పాలు ఘటనలో కిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న మహిళా రోగి మృతి

**రాజమహేంద్రవరం,పెన్ పవర్,మార్చి 4:**నగరంలో జరిగిన పాలు కల్తీ ఘటనకు సంబంధించిన ఆరోగ్య సమస్యల నేపథ్యంలో కిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న ఆర్ సూర్య కుమారి( 62) బుధవారం మరణించినట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కె వెంకటేశ్వర రావు తెలియజేశారు. మృతుని కుటుంబ సభ్యులకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ తరఫున ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. ప్రస్తుతం మొత్తం 12మంది రోగులు వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. మిగిలిన రోగుల ఆరోగ్య పరిస్థితి నిరంతరం పర్యవేక్షణలో ఉండగా, అవసరమైన అన్ని వైద్య చర్యలు కొనసాగు తున్నాయన్నారు. ఆసుపత్రుల వారీగా కిమ్స్ హాస్పిటల్ లో 5 మంది, డెల్టా హాస్పిటల్ లో 3 మంది, రెయిన్బో పిల్లల ఆసుపత్రిలో 3 మంది, రవి చైతన్య హాస్పిటల్ లో 1 వ్యక్తి చికిత్స పొందుతున్నారన్నారు.రోగులకు సంబంధిత నిపుణుల వైద్యుల పర్యవేక్షణలో సముచిత వైద్య చికిత్స అందిటుంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కె వెంకటేశ్వర రావు తెలిపారు.




# కొనసాగుతున్న ఉపాధి హామీ సోషల్ ఆడిట్ గ్రామ సభలు

**గోకవరం పెన్ పవర్ మార్చి 04 :--** గోకవరం మండలం లోని 2024 25 ఆర్థిక సంవత్సరంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం లో జరిగిన పనులపై సామాజికతనిఖీ గత కొంతకాలంగా మండలంలో కొనసాగుతుందని,బుధవారం మండలం లోని అచ్యుతాపురం వెదురుపాక గ్రామాల్లో గ్రామసభ కొనసాగింది ఈ గ్రామ సభల్లో పలు అభివృద్ధి పనులు ఏమేమి చేసి ఎంత పని చేశారు అనేదానిపై గత 20 రోజులుగా ఉపాధి హామీ సోషల్ ఆడిట్ సిబ్బంది గ్రామాల్లో తిరిగి ఉపాధి కూలీల వద్దకు వెళ్లి వివరాలు సేకరించారు చిన్నచిన్న అవకతవకలు ఏమన్నా ఉన్న వాటిని నమోదు చేసి గ్రామసభ దృష్టికి తీసుకు వచ్చారు. అచ్చుతాపురం గ్రామంలోని మండల అధ్యక్షతన గ్రామసభలు కొనసాగాయి. మండలంలోని అన్ని గ్రామసభలు పూర్తి అయిన అనంతరం మండల స్థాయిలో ప్రత్యేక సభ నిర్వహిస్తామని ఏ గ్రామంలో ఎక్కడ ఎక్కడ ఏమి జరిగింది ఎలా జరిగిందనేది గ్రామసభలో





స్పష్టంగా జిల్లాస్థాయి అధికారుల సమక్షం లో తెలియపరచడం జరుగుతుందని మహాత్మా గాంధీ జాతి గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఎలాంటి అవకతవకల పాల్పడిన సోషల్ ఆడిట్ చేస్తున్న అధికారులు దృష్టికి తీసుకువస్తే తప్పనిసరిగా చర్యలు ఉంటాయని మండల ఏపీఓ అప్పలరాజు తెలిపారు.

# గోకవరం మండలాన్ని తాకిన పెద్దపులి భయం.....

✸ భయం గుప్పెట్లో మల్లవరం ప్రజలు.....

**గోకవరం పెన్ పవర్ మార్చి 04:--**గత నెల రోజులుగా ఉమ్మడి తూర్పుగోదావరి పరిసర ప్రాంతాలలో ప్రజలను అధికారులను ఉనికిస్తున్న పెద్దపులి బయం వీడలేదు. ఒక పర్యాయం పట్టుకుని జూ వైద్య అధికారులు పర్యవేక్షణ అనంతరం రంపచోడవరం సమీపంలోని ఉన్న పాపికొండల అభయారణ్యం లో విడిచిపెట్టిన పెద్దపులి గత వారం రోజులుగా తిరిగి జనావాసాల మధ్య సంచరిస్తున్నట్లు కొన్ని చోట్ల పుకార్లు ఆనవాళ్లు అధికారులకు లభించాయి. దీనిలో భాగంగా గంగవరం శివారు గోకవరం సమీపంలో ఉన్న మల్లవరం సమీపంలో ట్యాంకు బీడు గ్రామ అటవీ పరిసర ప్రాంతాల్లో బుధవారం ఒక్కసారిగా పుకార్లు రావడంతో గోకవరం మండలం సమీపంలో ఉన్న మల్లవరం గ్రామ పరిసర ప్రాంత ప్రజలు భయాందోళన లో బిక్కుబిక్కుమంటూ కాలం వెల్లదీస్తున్నారు. ట్యాంకు బీడు సమీపంలో ఉన్న మల్లవరంలో విపరీతంగా వందల మంది జనాభా రాత్రి పగలు తమ దుంప వ్యవసాయ పనిపై గ్రామాన్ని విడిచి పొలాల లోనే జీవనో సాగిస్తూ ఉంటారు, ఇలాంటి సందర్భంలో సమీపంలోనే పెద్దపులి తిరుగుతుంది అనే భయంతో ఏ క్షణంలో ఏం జరుగుతుందని భయం గుప్పెట్లో అక్కడ ప్రజలు ఉన్నట్లు తెలుస్తుంది. తక్షణం పులి అటవీ ప్రాంతాన్ని విడిచి గోకవరం మండలం వైపు రాకుండా సంబంధిత అటవీశాఖ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని మల్లవరం గ్రామానికి చెందిన ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.




# ఏజెన్సీలో మాయమైపోతున్న మినీ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు

## తెలిసినా పట్టించుకోని విద్యుత్ శాఖ అధికారులు





**వై రామవరం, పెన్ పవర్, మార్చి 4 :** తూర్పు ఏజెన్సీలోని విద్యుత్ ట్రాన్స్ఫార్స్ చాలా చోట్ల అపహరణకు గురి అవుతున్న విద్యుత్ శాఖ ఉద్యోగులలో చలనం లేదని పలువురు ఆరోపిస్తున్నారు.

ఏజెన్సీలో మారుమూల ప్రాంతాలు కావడం, ట్రాన్స్ఫార్మర్లు పని చేయకపోయినా సంబంధిత శాఖ ఉద్యోగులు పట్టించుకోకపోవడంతో చిన్న ట్రాన్స్ఫార్మర్లు ఎక్కువగా అపహరణకు గురవుతున్నాయని స్థానికులు అంటున్నారు. చిన్న ట్రాన్స్ఫార్మర్లు ఊరికి దూరంగా ఉండటం దొంగల గ్యాంగ్ కు అనుకూలిస్తుందని తేలిపారు. ట్రాన్స్ఫార్మర్లలో ఉండే అతి విలువైన కాపర్ వైర్లు, కరెంట్ ఆయిలు దొంగలిస్తూ, డబ్బాలను మాత్రం వదిలేస్తున్నారని తెలిపారు. మినీ ట్రాన్స్ఫార్మర్ లు ఒక్కొక్కటి సుమారు లక్ష రూపాయలు పైనే ఖరీదు ఉంటుందని, విద్యుత్ ఉద్యోగులు అంటున్నారు. ఏజెన్సీలో పలుచోట్ల ట్రాన్స్ఫార్మర్లు అపహరణకు గురైన నేటి వరకు ఒక్క పోలీస్ కేసు కూడా నమోదు కాకపోవడం వెనుక విద్యుత్ శాఖ ఉద్యోగులు హస్తం కూడా ఉండే ఉంటుందని పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. మండలంలో చవిటిదిబ్బలు పంచాయతీ పూతి గుంట రోడ్డు వీధి గ్రామం దగ్గరలో ట్రాన్స్ఫార్మర్లో వైర్లు దొంగిలించబడి సుమారు ఆరు నెలలు అయిందని గ్రామస్తులు తెలిపారు. ఈ సంఘటనపై పెన్ పవర్ దినపత్రికలో మినీ ట్రాన్స్ఫారంలో వైర్లు ఆయిల్ దొంగిలించిన దొంగలు, చలనం లేని విద్యుత్ శాఖ ఉద్యోగులు అనే శీర్షిక న ఫిబ్రవరి 28వ తేదీన వార్త ప్రచురణ అయిందని, ఈ విషయం విద్యుత్ శాఖ ఉద్యోగులకు తెలిసిన నేటి వరకు దానిపై ఏ విధమైన నిరోధక చర్యలు తీసుకోలేదని స్థానికుల ఆరోపిస్తున్నారు. అదేవిధంగా అడ్డతీగల మండలంలో ప్రధాన రహదారి ప్రక్కనే మినీ ట్రాన్స్ఫార్మర్లు వైర్లు దొంగిలించిన అధికారులకు తెలిసిన ఏ విధమైన పోలీస్ కంప్లైంట్ చేయలేదని అంటున్నారు. రాత్రి సమయంలో దొంగలు వాహనాలతో వచ్చి ఈ ట్రాన్స్ఫార్మర్లను దొంగలిస్తున్నారని స్థానికులు అంటున్నారు.ఇకనైనా విద్యుత్ శాఖ ఉద్యోగులు అధికారులు స్పందించి ట్రాన్స్ఫార్మర్లో కాపర్ వైర్, కరెంట్ ఆయిల్ దొంగలను పట్టుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని వినియోగదారులు కోరుతున్నారు.

# సహజ వ్యవసాయ ఆహారం తో కుటుంబ ఆరోగ్యం





✸ "సహజ వ్యవసాయ ప్రయోజనాలపై
✸ కలెక్టరేట్‌లో అవగాహన శిక్షణా
✸ కలెక్టర్ కీర్తి చేకూరి

**రాజమహేంద్రవరం, పెన్పవర్, మార్చి4 :**సహజ వ్యవసాయ ఉత్పత్తుల వినియోగం తో కలిగే ఆరోగ్య, పోషణ ప్రయోజనాలపై బొమ్మూరు లొని జిల్లా కలెక్టరేట్ పిజిఆర్ ఎస్ మీటింగ్ హాల్ లో అవగాహన శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో, పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖకు అనుబంధంగా పనిచేస్తున్న ఏపీసిఎన్ఎఫ్ రైతు సాధికార సంస్థ సమన్వయంతో ఈ కార్యక్రమం జరిగింది.

ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంగా మాట్లాడిన జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి రసాయన వ్యవసాయం, పురుగు మందులు, యూరియా వినియోగం వల్ల ఆరోగ్య సమస్యలు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. సహజ వ్యవసాయం తో పండించిన ఆహారాన్ని వినియోగించడం వల్ల కుటుంబ ఆరోగ్యం కాపాడుకోవచ్చని తెలిపారు.ఇంటి వద్ద స్థలం ఉన్న వారు హౌస్ గార్డెన్స్, టెర్రస్ గార్డెన్స్ ఏర్పాటు చేసుకోవాలని, సహజ పద్ధతుల్లో కూరగాయలు, పండ్లు, ధాన్యాలు సమృద్ధిగా అందిస్తాయని వివరించారు.ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను అంగన్‌వాడీ కేంద్రాల లో చిన్నారులకు, పాఠశాల విద్యార్థులకు, గర్భిణీ స్త్రీలకు, పాలిచ్చే తల్లులకు అందిస్తే ఆరోగ్య స్థితి మెరుగుప డుతుందని జిల్లా అధికారులు అభిప్రాయపడ్డారు. పిఎంఎంఎఫ్ ఎంఈ అధికారులు సమగ్ర అవగాహన కల్పించారు.డిఆర్డిఆర్ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి నాగేష్ మాట్లాడుతూ, మహిళా సంఘాలు కమిటీలుగా ఏర్పడి గ్రామ స్థాయిలో సేంద్రీయ వ్యవసాయ సాగును ప్రోత్సహించాలని సూచించారు. అన్ని శాఖలు వాటి స్థాయిలో ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల వినియోగాన్ని పెంపొందించే విధంగా కార్యాచరణ ప్రణాళికలు రూపొందించి, వాటి అమలును సమీక్షించుకోవాలని కోరారు.ఈ సందర్భంగా రైతుల స్టాళ్లు ఏర్పాటు చేసి సహజ వ్యవసాయ ఉత్పత్తులు, ఆకుకూరలు, కూరగాయలు అవసరమైన ఇన్‌పుట్స్ ప్రదర్శించారు. .ఈ కార్యక్రమంలో డీఆర్ డి ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి నాగేష్ జిల్లా వ్యవసాయ అధికారి కె. రాబర్ట్ పాల్, ఏపిఎంఎయిఈ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎ. దుర్గేష్, జిల్లా ఉద్యానవన అధికారి ఎన్. మల్లికార్జున రావు, ఏపీ సి ఎన్ ఎఫ్ జిల్లా ప్రాజెక్టు అధికారి బి. తాతా రావు, డీఆర్ డి ఏ ఏపిడి సత్యం నాయుడు , సహాయ జిల్లా ప్రాజెక్టు అధికారి ఎస్. మహబూబ్ వాలి, జిల్లా సమాఖ్య ప్రెసిడెంట్ కే . అరుణ కుమారి, సెక్రటరీ డి. లక్ష్మి పార్వతి , ట్రెజరర్ ఎస్కే ఫాతిమా , డిపిఎంలు, ఏపిఎంలు, మండల సమాఖ్య అధ్యక్షులు, హెల్త్ సబ్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కోరుకొండ నరసన్న హుండీ లెక్కింపు...



✸ 21,20652 లక్షల ఆదాయం..
✸ గత సంవత్సరం కన్నా తక్కువ ఆదాయం..

**కోరుకొండ, పెన్ పవర్, మార్చ్4:** కోరుకొండ నరసన్న హుండీ లెక్కింపు కార్యక్రమం చేపట్టారు. బుధవారం ఉదయం స్వామివారి ఆలయంలో అన్నవరం దేవస్థానం సభ్యులు హుండీ లెక్కింపులో 21,20652 లక్షల ఆదాయం వచ్చింది. గత సంవత్సరం 22,97845 లక్షల ఆదాయం వచ్చింది. గత సంవత్సరం కన్నా ఈ సంవత్సరం 1,77,193 లక్షల ఆదాయం తగ్గింది. ఐదవ రోజు గ్రహణం కారణంగా భక్తులు తగ్గుముఖం పట్టడంతో నరసన్న హుండీ ఆదాయం తగ్గింది.






# గంగవరం ఆశ్రమ హాస్టల్‌లో భోజనంపై విద్యార్థుల ఆందోళన





✸ ఐటీడీఏ పీవోకు ఫిర్యాదు చేసేందుకు నిర్ణయం డిప్యూటీ డైరెక్టర్ ఆకస్మిక తనిఖీ

**గంగవరం, పెన్ పవర్ మార్చి 4:** గంగవరం గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాల వసతి గృహంలో అందిస్తున్న భోజనం నాణ్యత లేమిగా ఉందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. హాస్టల్‌లో పెట్టే భోజనం అధ్వానంగా ఉండటంతో పాటు, స్టోర్ రూమ్‌లో నిల్వ ఉంచిన సరుకుల నుంచి దుర్వాసన వస్తోందని వారు ఆరోపించారు. ఈ విషయాన్ని వార్డెన్ దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదని వాపోయారు.సమస్యల పరిష్కారం కోసం సుమారు 20 మంది పదో తరగతి విద్యార్థులు బుధవారం రంపచోడవరం వెళ్లి ఐటీడీఏ పీవో దృష్టికి విషయం తీసుకెళ్లాలని నిర్ణయించుకున్నారు. "మరో నెలలో పరీక్షలు పూర్తయిన తర్వాత మేము హాస్టల్‌ను వీడిపోతాం. కానీ మా తర్వాత వచ్చే చిన్న తరగతుల విద్యార్థులు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నాం" అని విద్యార్థులు తెలిపారు.హాస్టల్‌లో తక్షణం పరిశుభ్రత చర్యలు చేపట్టి, నాణ్యమైన ఆహారం అందించేలా ఉన్నతాధికారులు జోక్యం చేసుకోవాలని వారు కోరుతున్నారు. సమస్యలపై ప్రశ్నించిన తమకు కుంటి సాకులు చెబుతూ నోరు నొక్కుతున్నారని ఆరోపించారు.ఐటీడీఏ పీవో అందుబాటులో లేకపోవడంతో విద్యార్థులు గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రుక్మండయ్యకు ఫిర్యాదు చేశారు. విద్యార్థుల ఫిర్యాదు మేరకు గిరిజన సంక్షేమ డిప్యూటీ డైరెక్టర్ రుక్మండయ్య బుధవారం సాయంత్రం గంగవరం గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతి గృహంలోని స్టోర్ రూమ్, వంటశాలను పరిశీలించి, విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు.సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిసింది. ఈ తనిఖీలో ప్రధానోపాధ్యాయుడు శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ ప్రేరేపిత ప్రసంగాలు చేస్తున్న ఆధ్యాత్మిక వేత్తలు



- తెలుగు నాడుగా మార్చాలని కోరడం సమంజసం కాదు
- రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మేడా శ్రీనివాస్ విమర్శ

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, మార్చి 4:** హిందూ ధార్మిక, ఆధ్యాత్మిక వేత్తలు, పీఠాధిపతులు హిందూ ధర్మ ఆధ్యాత్మిక ధర్మాన్ని వ్యాప్తి చేయడానికి బదులు గా రాజకీయ ప్రేరేపిత ప్రసంగాలు చేస్తూ అధికార రాజకీయ పార్టీలకు ప్రచారకర్తలుగా మారారని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మేడా శ్రీనివాస్ విమర్శించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో బుధవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రముఖ హిందూ ధార్మిక ఆధ్యాత్మి వేత్తగా పేరుగాంచిన గరికిపాటి నరసింహారావు ధార్మిక ఉపన్యాసాలను పక్కనపెట్టి రాజకీయ ఉపన్యాసాలు చేయడం విస్మయాన్ని కలిగిస్తుంద న్నారు. ఇటీవల ఒక ప్రసంగంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని తెలుగు నాడుగా మార్చాలని పేర్కొనడాన్ని తప్పుపట్టారు. రామాయణ, మహాభారత, పురాణ ఇతిహాసాల నుండి, క్రీస్తు శకం 12వ శతాబ్దం నుంచి భాషా ,సాహిత్య జాతి పరంగా ఆంధ్ర (శబ్దానికి) పదానికి ఉన్న విశిష్టత సంగతి గరికిపాటి తెలియదని తాను అనుకోవడంలే దన్నారు. అయితే ఆయన అధికార రాజకీయ నేతల ప్రలోభాలకు లోనయి చేసిన ప్రసంగంగా భావిస్తున్నట్లు ఆయన అభిప్రాయపడ్డారు. స్వాతంత్ర్యం అనంతరం కూడా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో జై ఆంధ్ర ఉద్యమం ఉధృతంగా సాగిందని, ఆ తర్వాత దివంగత ముఖ్య మంత్రి ఎన్టీఆర్ కూడా తెలుగు నాడు పేరు పెట్టడానికి అంగీకరించలేదని గుర్తు చేశారు. తెలుగు నాడు పెట్టడానికి ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ తెలుగుజాతి విభజన చెందన్నారు. తెలుగు నాడుకు బదులుగా ఆంధ్ర నాడు పెట్టిన సమంజసమేనన్నారు. సామాజిక , జాతి విచ్చిన్ననికి దారి తీస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్లో జరుగుతున్న రాజకీయ ప్రేరేపిత ఆధ్యాత్మిక భావజాలాన్ని , మతోన్మాద వాదాలను వ్యతిరేకించాల్సిన ఆవశ్యకత మేధావి వర్గానికి ఆసన్నమైందన్నారు. కొంతమంది మేధావులు రాజకీయ బానిసలుగా మారి దేశ సంస్కృతి,జాతి సాంప్రదాయాలను తప్పుదారి పట్టించడం వల్ల శాంతి సామరస్యాలు దెబ్బ తింటాయన్నారు. ధార్మిక ప్రసంగాలకే పరిమితం కావాలని రాజకీయ కుట్రలో భాగస్వాములు కావద్దని హెచ్చరించారు. ఈ సమావే శంలో ఆర్టీసీ నాయకులు పెండ్యాల రామకృష్ణ, లంక దుర్గాప్రసాద్ గంగా దుర్గారావు త్రినాథ్ ,ప్రసాదు, షేక్ దేవి,సాయి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా మహిళా దినోత్సవ వారోత్సవాలు నిర్వహణ

మహిళల భద్రత, బాలికలకు ఆత్మ రక్షణ మెలకువలపై అవగాహన .



**రాజమహేంద్రవరం పెన్ పవర్ మార్చి 4** అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలలో భాగంగా జిల్లా ఎస్ పి డి. నరసింహ కిషోర్ ఆదేశాల మేరకు, జిల్లా వ్యాప్తంగా వివిధ స్కూళ్లు , కాలేజీలలో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తూ మహిళల భద్రత సాధికారతపై విస్తృత అవగాహన కల్పించి, బాలికలకు ఆత్మ రక్షణ సంబంధించి మెలకువలు నేర్పించారు. ఈ వారోత్సవాల్లో భాగంగా జిల్లా వ్యాప్తంగా విద్యాసంస్థ లలో విద్యార్థులకు సైబర్ నేరాలు, మత్తు పదార్థాల వినియోగం (డ్రగ్స్) వల్ల కలిగే అనర్థాలు, పోక్సో చట్టం , రోడ్డు భద్రత నియమాలు, మహిళా భద్రత కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వాల నూతన చట్టాలపై సమగ్ర వివరణ ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో విద్యార్థినులకు కరాటే మాస్టర్లు ప్రత్యక్షంగా వివిధ రకాల స్వీయరక్షణ పద్ధతులను ప్రదర్శిస్తూ శిక్షణ అందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మార్చి 8వ తేదీ మహిళా దినోత్సవం వరకు జిల్లా వ్యాప్తంగా వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ తరహా కార్యక్రమాలు మహిళల్లో శక్తి, మానసిక స్థైర్యం, స్వీయరక్షణ సామర్థ్యాలను పెంపొందించేందుకు దోహదపడతాయన్నారు. చదువుతో పాటు శారీరక దృఢత్వం కూడా ఎంతో ముఖ్యమని, కరాటే , ఇతర మార్షల్ ఆర్ట్స్ వంటి శిక్షణలను నేర్చుకోవడం ద్వారా తమ భద్రతను మరింత బలోపేతం చేసుకోవచ్చని తెలిపారు.
విద్యార్థినులు అపరిచిత వ్యక్తులతో జాగ్రత్తగా వ్యవహరించడం, ప్రమాదకర పరిస్థితుల్లో వెంటనే కుటుంబ సభ్యులు లేదా పోలీసులకు సమాచారం అందించడం, మహిళల కోసం ఏర్పాటు చేసిన డయల్ 112 లేదా శక్తి యాప్ వంటి అత్యవసర సేవలను వినియోగించుకోవాలని సూచించారు.

# విజ్ఞాన వారోత్సవాలు విజయానికి సోపానాలు



విద్యాశాఖ అధికారులు.

**గోపాలపురం, పెన్ పవర్, ఫిబ్రవరి 4.** విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడానికి విజ్ఞాన వారోత్సవాలు ఎంతగానో ఉపయోగపడతాయని మండల విద్యాశాఖ అధికారులు జి శ్రీనివాసరావు, ఏ మహేశ్వరరావు పేర్కొన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి వాసుదేవరావు ఆదేశాలు మేరకు గోపాలపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం విజ్ఞాన వారోత్సవాలను నిర్వహించారు. పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు, క్లస్టర్ చైర్మన్ పి వెంకట కనక పద్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు మండల విద్యాశాఖ అధికారులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా ప్రైమరీ, సెకండరీ భాగాలలో పోస్టర్ ప్రజెంటేషన్, క్విజ్, డిబేట్ పోటీలు, సైన్స్ సెమినార్, ఫ్యాన్సీ వస్త్రధారణ పోటీలు వంటివి నిర్వహించారు. మండల స్థాయిలో నిర్వహించిన ఈ పోటీల్లో స్థానిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల, గోపాలపురం జిల్లా పరిషత్ పాఠశాల, రాజంపాలెం పాఠశాల కు చెందిన విద్యార్థులు విజేతలగా నిలిచారన్నారు. మండల స్థాయిలో ఎంపిక కాబడిన విద్యార్థులను ఈ నెల ఆరో తేదీన రాజమహేంద్రవరంలోని ఎస్కే వీటి పాఠశాలలో జరిగే జిల్లా స్థాయి పోటీలకు పంపించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారులు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడలు, వివిధ రకాల పోటీలు, సమాజ సేవ, క్రమశిక్షణ వంటి వాటిపై సైతం దృష్టి పెట్టవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో భాగంగా వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు తర్ఫీదునిచ్చిన ఉపాధ్యాయులను, వారి తల్లిదండ్రులను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిఆర్పి కొయ్య నాగరాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జి జి హెచ్ సూపర్నిడెంట్ గా బాధ్యతలు స్వీకరించిన


# డాక్టర్ రాజశేఖర్ కెనడీ కి అభినందనలు




**రాజమహేంద్రవరం పెన్ పవర్ మార్చి 4:** స్థానిక ప్రభుత్వ సామాన్య ఆస్పత్రి సూపర్నిడెంట్ గా డాక్టర్ రాజశేఖర్ కెనడీ కొత్తగా బాధ్యతలు స్వీకరించారు.
డాక్టర్ కెనడీ రాజమండ్రి ప్రభుత్వాసుపత్రికి విచ్చేసిన సందర్భంగా తూర్పుగోదావరి బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు పట్నాల విజయకుమార్ ఆధ్వర్యంలో సాలువా కప్పి పూలదండలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాజమండ్రి సిటీ ఇంచార్జ్ ఇసుక పట్ల రాంబాబు, రాజానగరం నియోజకవర్గ అధ్యక్షులు కొల్లాటి అబ్బులు,రాజమండ్రి రూరల్ ఇంచార్జ్ కొండపల్లి సూరిబాబు,నక్క వెంకటరత్నం రాజు, జిల్లా అడ్వైజర్ సాకే ధర్మరాజు, సీతానగరం మండల అధ్యక్షులు (కొత్తపల్లి శేఖర్ బాబు, రాజమండ్రి రూరల్ చీపురుపల్లి గ్రామం అధ్యక్షులు కన్నెం సూరిబాబు , నాగులు తదితరులు అభినందనలు తెలిపారు.

## ఇంటి పన్ను వసూలు పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన

# అడ్డతీగల ఎం.పీ.డీ.వో కుమార్..




**అడ్డతీగల,పెన్ పవర్, మార్చి04 :** అడ్డతీగల మండలం లో బుధవారం ఉదయం ఇంటి పన్ను వసూళ్ల పై స్పెషల్ డ్రైవ్ పంచాయతీ అధికారులతో కలిసి,అడ్డతీగల ఎం.పీ.డీ.వో కుమార్ నిర్వహించారు. మండల కేంద్రమైన అడ్డతీగల లో ప్రతి ఇంటికి మరియు ప్రతి షాప్ కి వెళ్ళి, ఇంటి పన్నులు వసూలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ నెల 15 వ తేదీ లోగా అందరూ ఇంటి పన్నులు చెల్లించాల్సిందిగా, పంచాయతీ సిబ్బంది ఇంటి మరియు షాపు యజమానులకు తెలియజేశారు . కాగా ఇప్పటి వరకు అడ్డతీగల మండలంలో 22 గ్రామ పంచాయతీలకు, 20 గ్రామ పంచాయతీలు 100% ఇంటి పన్నులు వసూలు చేయడం జరిగిందని, ఎం.పీ.డీ.వో తెలిపారు . అడ్డతీగల 65% పూర్తి అయినదని అలాగే గొంటువానిపాలెం 72% ఇంటి పన్ను వసూలు పూర్తి చేసామని, ఇంటి పన్నులు ద్వారా వచ్చే సొమ్ముతో మౌలిక వసతి సదుపాయాలు కల్పిస్తామని, ప్రతి ఒక్కరూ ఇంటి పన్ను చెల్లించి సహకరించాలని, గ్రామపంచాయతీ సిబ్బందితో కలిసి ఎం.పీ.డీ.వో కుమార్ విజ్ఞప్తి చేశారు.

# నాగాంజలి తండ్రికి ఎమ్మెల్యే ఆదిరెడ్డి ఆర్థిక సహాయం



**రాజమహేంద్రవరం, పెన్ పవర్ ,మార్చి 4:** బొల్లినేని ఆసుపత్రిలో ఫార్మశీ ఇంటర్న్గా చేస్తూ ఆత్మహత్య చేసుకున్న నాగాంజలి (అంజలి) అనే విద్యార్థిని ఘటన తెలిసిందే. అయితే ఆ సంఘటన జరిగిన సమయంలో ఆమె కుటుంబ సభ్యులను ఆర్థికంగా ఆదుకుంటామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ హామీ ఇవ్వడం జరిగింది. ఆ మేరకు బుధవారం పోస్టల్ కాలనీలోని జనసేన పార్టీ సిటీ ఇన్ఛార్జ్ అనుశ్రీ సత్యనారాయణ ఇంటి వద్ద ఆయనతో కలిసి నాగాంజలి తండ్రికి రెండు లక్షల రూపాయలు నగదు రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ , బాధితులు ఎవరైనా ఇబ్బందులు ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే తాము అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నగర అధ్యక్షులు మజ్జి రాంబాబు, జిల్లా అధికార ప్రతినిధి దాస్యం ప్రసాద్, నాగాంజలి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# తూర్పుగోదావరి క్రీడాకారుల ప్రతిభకు కలెక్టర్ అభినందనలు




**రాజమహేంద్రవరం, పెన్ పవర్ మార్చి 4:** దివ్యాంగ క్రికెట్ బోర్డ్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో, సమీర్ దివ్య సాహిత్య ట్రస్ట్ నిర్వహణలో ఒడిశా రాష్ట్రంలో ఫిబ్రవరి 21 నుండి 23 వరకు జరిగిన వీల్చైర్ క్రికెట్ పోటీలలో ఆంధ్రప్రదేశ్ జట్టు ద్వితీయ స్థానం సాధించింది. ఈ జట్టులో మొత్తం 8 మంది క్రీడాకారులు తూర్పుగోదావరి జిల్లాకు చెందినవారు కావడం విశేషం.
ఈ సందర్భంగా తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ కలెక్టర్ కీర్తి చేకూరి క్రీడాకారులను అభినందించారు. దివ్యాంగ క్రీడాకారులు ప్రతిభతో రాష్ట్రానికి కీర్తి తీసుకువచ్చారని ప్రశంసించారు. భవిష్యత్తులో మరిన్ని జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని ఉత్తమ విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. జిల్లా పరిపాలన తరపున అవసరమైన ప్రోత్సాహం, సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడాభివృద్ధి అధికారి (డీఎస్డీఓ) శేషగిరి, యోగా కోచ్ నాగేంద్ర, ఫుట్బాల్ కోచ్ నాగరాజు, చెస్ కోచ్ జగన్నాథరావు తదితరులు పాల్గొన్నారు.

# అడ్డతీగల మండలంలో మూడవ విడత భూముల రీ సర్వే...


**అడ్డతీగల,పెన్ పవర్,మార్చ్ 04:** ఈనెల 5వ తేదీ నుండి అడ్డతీగల మండలంలో మూడో విడత భూముల రీ-సర్వే ప్రారంభం కానున్నాయని,
అడ్డతీగల మండల పరిధిలోని 49 రెవెన్యూ గ్రామాల్లో మూడవ విడత భూముల రీ-సర్వే కార్యక్రమం మార్చి 5వ తేదీ నుంచి జూలై 1వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు తహసీల్దార్ దొరకయ్య బుధవారం తెలిపారు.
స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మాట్లాడుతూ, రైతుల భూముల రికార్డులను మరింత పారదర్శకంగా, ఖచ్చితంగా అప్డేట్ చేయడమే ఈ రీ-సర్వే లక్ష్యమని వివరించారు. ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా భూముల సరిహద్దులు, కొలతలు, యాజమాన్య వివరాలు సరిచేసి, రైతులకు స్పష్టమైన రికార్డులు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.
ఈ సర్వే ప్రక్రియ సజావుగా, విజయవంతంగా సాగాలంటే మండల ప్రజలు, రైతులు, భూయజమానులు సంబంధిత రీ-సర్వే అధికారులు, సర్వేయర్లకు పూర్తి సహకారం అందించాలని,తహసీల్దార్ దొరకయ్య ప్రజలందరికీ విజ్ఞప్తి చేశారు. సర్వే సమయంలో ఏవైనా సందేహాలు, అభ్యంతరాలు ఉంటే వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలని కోరారు.
రీ-సర్వే ద్వారా రాష్ట్రవ్యాప్తంగా భూముల రికార్డుల్లోని అస్థిరతలు తొలగి, భూవివాదాలు తగ్గి, రైతులకు న్యాయమైన హక్కులు కల్పించే దిశగా, ప్రభుత్వం చర్యలు చేపడుతుందని అడ్డతీగల తాసిల్దార్ దొరకయ్య తెలిపారు.

## రూ.20 లక్షలతో భూపతిపాలెం రెసిడెన్షియల్ స్కూల్ అభివృద్ధి కి ఫలించిన స్కూల్ చైర్మన్ గళ్ళ రాము కృషి



**గోకవరం పెన్ పవర్ మార్చి 04 :--** ఎమ్మెల్యే నిధుల నుండి రూ.20 లక్షలు కేటాయించి భూపతిపాలెం రెసిడెన్షియల్ స్కూల్ అభివృద్ధికి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఇవ్వడం జరిగిందని భూపతిపాలెం రెసిడెన్షియల్ స్కూల్ తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ గల్లా రాము తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యతోనే పిల్లల జీవితాలు వికసిస్తాయని అందుకే ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ విద్యాలయాలకు అధిక ప్రాధాన్యతను ఇస్తున్నారని ఇచ్చినమాట ప్రకారంగా పాఠశాల డార్మిటరీ కి వెళ్లే దారి సీసీ రోడ్లు వేయుటకు రూ.20 లక్షలు కేటాయించడం జరిగిందని రాము తెలిపారు. అంతకు ముందు పాఠశాలకు ఉన్న విద్యుత్ సమస్యను ఎమ్మెల్యే నెహ్రూ దృష్టికి తీసుకువెళ్లి నిధులు సమ కూర్చడంలో స్కూల్ చైర్మన్ గల్లా రాము చూపిన చొరవ మరువలేనిదని పాఠశాల ప్రిన్సిపాల్ పి సత్య శేఖర్ తెలిపారు. జ్యోతుల నెహ్రూ ఎమ్మెల్యేగా బాధ్యతలు స్వీకరించిన మరుసటి రోజు నుండి భూపతిపాలెం స్కూల్ కు మహర్దశ పట్టిందని, సమర్థ వంతమైన నాయకుడు గళ్ళ రాముని స్కూల్ చైర్మన్ గా నియమించడంతో స్కూలు యొక్క బాగోగులు ఎప్పటికప్పుడు ఎమ్మెల్యేకు తెలిసే విధంగా రాము కృషి చేస్తున్నారని ప్రిన్సిపాల్ పి సత్య శేఖర్ అన్నారు.

# వైరామవరం, గుర్తేడు మండలాల్లో నూరు శాతం ఇంటి పన్ను వసూళ్లు



Panchayat Wise Demand Collection Balance Report -04.03.2026.
Mandal : Y. Ramavaram

| | | | Demand | | | | Collection | | | | | | Balance | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| S. No. | Panchayat Code | Panchayat Name | Total Assessments | Arrear(Rs) | Current(Rs) | Total(Rs) | Collection Assessments | Arrear(Rs) | Current(Rs) | Total(Rs) | Collection Percentage(%) | Assessments Percentage(%) | Balance Assessments | Arrear(Rs) | Current(Rs) | Total(Rs) | Balance Percentage(%) | Asse me Per tag |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 | 15 | 16 | 17 | 18 | 1 |
| 1 | 199912 | Boddagandi | 1082 | 0 | 12.81 | 12.81 | 1004 | 0 | 12.61 | 12.61 | 98.44 | 92.79 | 78 | 0 | 0.2 | 0.2 | 1.56 | 7. |
| 2 | 199913 | Chamagadda | 408 | 0 | 0.85 | 0.85 | 394 | 0 | 0.82 | 0.82 | 96.47 | 96.57 | 14 | 0 | 0.03 | 0.03 | 3.53 | 3. |
| 3 | 199914 | Chavitidibbalu | 272 | 0 | 0.97 | 0.97 | 252 | 0 | 0.91 | 0.91 | 93.81 | 92.65 | 20 | 0 | 0.06 | 0.06 | 6.19 | 7. |
| 4 | 199915 | Chintalapudi | 359 | 0 | 0.58 | 0.58 | 341 | 0 | 0.56 | 0.56 | 96.55 | 94.99 | 18 | 0 | 0.02 | 0.02 | 3.45 | 5. |
| 5 | 199916 | Dalipadu | 286 | 0 | 0.78 | 0.78 | 286 | 0 | 0.78 | 0.78 | 100 | 100 | 0 | 0 | 0 | 0 | 0 | [illegible] |
| 6 | 199917 | Daragedda | 343 | 0 | 0.68 | 0.68 | 343 | 0 | 0.68 | 0.68 | 100 | 100 | 0 | 0 | 0 | 0 | 0 | [illegible] |
| 7 | 199918 | Devaramadugula | 243 | 0 | 0.64 | 0.64 | 243 | 0 | 0.64 | 0.64 | 100 | 100 | 0 | 0 | 0 | 0 | 0 | [illegible] |
| 8 | 199919 | Gurthedu | 363 | 0 | 0.73 | 0.73 | 363 | 0 | 0.73 | 0.73 | 100 | 100 | 0 | 0 | 0 | 0 | 0 | [illegible] |
| 9 | 199921 | Kaniwada | 346 | 0 | 0.55 | 0.55 | 346 | 0 | 0.55 | 0.55 | 100 | 100 | 0 | 0 | 0 | 0 | 0 | [illegible] |
| 10 | 199922 | Kota | 276 | 0 | 0.45 | 0.45 | 276 | 0 | 0.45 | 0.45 | 100 | 100 | 0 | 0 | 0 | 0 | 0 | [illegible] |
| 11 | 199920 | K. Yerragonda | 380 | 0 | 0.99 | 0.99 | 380 | 0 | 0.99 | 0.99 | 100 | 100 | 0 | 0 | 0 | 0 | 0 | [illegible] |
| 12 | 199924 | Panasalapalem | 228 | 0 | 0.58 | 0.58 | 228 | 0 | 0.58 | 0.58 | 100 | 100 | 0 | 0 | 0 | 0 | 0 | [illegible] |
| 13 | 199925 | Pathakota | 539 | 0 | 1.09 | 1.09 | 538 | 0 | 1.09 | 1.09 | 100 | 99.81 | 1 | 0 | 0 | 0 | 0 | 0. |
| 14 | 199923 | P. Yerragonda | 221 | 0 | 0.38 | 0.38 | 221 | 0 | 0.38 | 0.38 | 100 | 100 | 0 | 0 | 0 | 0 | 0 | [illegible] |
| 15 | 199927 | Yarlagedda | 213 | 0 | 0.56 | 0.56 | 213 | 0 | 0.56 | 0.56 | 100 | 100 | 0 | 0 | 0 | 0 | 0 | [illegible] |
| 16 | 199928 | Yerramareddipal | 378 | 0 | 0.73 | 0.73 | 356 | 0 | 0.69 | 0.69 | 94.32 | 94.18 | 22 | 0 | 0.05 | 0.05 | 6.85 | 5. |
| 17 | 199926 | Y.Ramavaram | 325 | 0 | 1.21 | 1.21 | 313 | 0 | 1.19 | 1.19 | 98.35 | 96.31 | 12 | 0 | 0.02 | 0.02 | 1.65 | 3. |
| | | Grand Total | 6262 | 0 | 24.58 | 24.58 | 6097 | 0 | 24.21 | 24.21 | 98.49 | 97.37 | 165 | 0 | 0.38 | 0.38 | 1.55 | 2. |

**వై రామవరం/ గుర్తేడు, పెన్ పవర్, మార్చి 4 :** వై రామవరం,గుర్తేడు మండలాల్లో 11 పంచాయితీలలో నూరు శాతం ఇంటి పన్నులు వసూలు చేయడం జరిగిందని ఎంపీడీవో కే. బాపన్న దొర తెలిపారు.
రెండు మండలాల్లో 17 పంచాయతీలు ఉండగా, 11 పంచాయతీలలో నూరు శాతం ఇంటి పన్నులు వసూలు అయ్యాయి అని, మిగిలిన ఆరు పంచాయతీలలో రెండు రోజులలో పన్నులు వసూలు చేయాలని కమిషనర్ పంచాయతీ రాజ్, రూరల్ డెవలప్మెంట్ ఆదేశించారని తెలిపారు. కమిషనర్ ఉత్తర్వులను తూచా తప్పకుండా పాటించి ఇంటి పన్నులు నూరు శాతం వసూళ్లు చేసే విధంగా పంచాయతీ డెవలప్మెంట్ ఆఫీసర్లు చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో ఆదేశించారు.

## కోరుకొండ తహసీల్దార్‌గా డి.సుగుణ బాధ్యతలు..



**కోరుకొండ, పెన్ పవర్, మార్చి 4:** కోరుకొండ మండల నూతన తహసీల్దార్‌గా డి.సుగుణ బుధవారం బాధ్యతలు స్వీకరించారు.

ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ మండలంలోని రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ప్రజలకు అందుబాటులో ఉంటూ పారదర్శకమైన సేవలు అందించడానికి కృషి చేస్తానని తెలిపారు. ముఖ్యంగా భూమి సంబంధిత సమస్యలు, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం కార్యాలయ సిబ్బంది తాసిల్దార్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.

## సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి





**పెన్ పవర్, ఉంగుటూరు మార్చి 04:**నేటి విద్యార్థులు సెల్ ఫోన్లకు బానిసలు కాకుండా సైబర్ నేరాల నుంచి జాగ్రత్తగా ఉండాలని చేబ్రోలు ఎస్సై మామిడాల సూర్యభగవాన్ అన్నారు. ఉంగుటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో "సైబర్ నేరాలు పాఠశాలల విద్యార్థులు అప్రమత్తం" అనే అంశంపై అవగాహన సదస్సు ప్రధానోపాధ్యాయుడు మద్దా రాజ రవీంద్ర అధ్యక్షతన నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్సై సూర్యభగవాన్ మాట్లాడుతూ విద్యార్థులు చరవాణీలలో తెలియని వెబ్‌సైట్లు, అనవసర యాప్స్ వాడకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సైబర్ నేరస్థులు ఆకర్షణీయమైన మాటలు, వెబ్ పోస్టర్లు, లింకులు పంపించి మోసం చేసే ప్రమాదం ఉందని తెలిపారు. అలాంటి లింకులను క్లిక్ చేయకుండా అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ ఉంగుటూరు, చేబ్రోలు సూపర్వైజర్లు బీవీ శ్రీలక్ష్మి, శారదామణి, అంగన్వాడీ కార్యకర్తలు భీమడోలు సుజాత తదితరులు పాల్గొన్నారు.

## భార్య , అత్త హత్య కేసులో నలుగురు ముద్దాయిలు అరెస్ట్

✷ 24 గంటల్లోనే నిందితులను అదుపులోకి నిందితులు పై ఇదివరకే నేర చరిత్ర



**సీతానగరం , పెన్ పవర్ మార్చి 4:**మండలంలోని బొబ్బలంక గ్రామంలో సంచలనం సృష్టించిన భార్య ,అత్త హత్య కేసులో ముద్దాయిలు అయిన నలుగురు వ్యక్తులను బుధవారం అరెస్టు చేశామని కోరుకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్ వి వి ఎస్ మూర్తి తెలిపారు. ఈ నెల రెండో తేదీన బొబ్బిలంక గ్రామంలో రాత్రి సమయంలో తన భార్య సోడదాసి లత (31) ను తన ముగ్గురు స్నేహితులతో కలిసి ఆమె భర్త సొడదాసి సీతారామరాజు (36) కత్తితో పొడిచి హత్య చేసాడని సి ఐ తెలిపారు. ఈ హత్య ను అడ్డుకోబోపోయిన ఆమె అత్త గుమ్మడి లక్ష్మి( 51)ను కత్తితో పొడిచి ఇద్దరిని హత్య చేశాడన్నారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు సోడదాశి సీతారామరాజు (36)ను అతనికి సహకరించిన అతని స్నేహితులు సో డదాసి రమేషు, చిత్రపు అజయ్ కుమార్, కన్నెం సురేష్ లను అరెస్టు చేశామని సిఐ తెలిపారు. నిందితుడుతో హత్య రాలికి పెళ్లయిందని ముగ్గురు పిల్లలు కూడా ఉన్నారన్నారు. అయితే కుటుంబ కలహాలతో భార్యాభర్తలు విడిపోయరని ఇటీవల పుట్టింటిలో బొబ్బిలంకలో పుట్టింటి కి వచ్చి నివాసం ఉంటుందన్నారు. అదేవిధంగా నిందితుడు కూడా ఆమె ఉంటున్న వీధిలోనే నివాసం ఉంటున్నాడని భార్య సంతోషంగా ఉండడం ఇష్టం లేక ఈ హత్యకు మరో ముగ్గురితో కలిసి పథకం పని హత్యకు పాల్పడినట్లుగా సిఐ తెలిపారు. హత్య రాలి సోదరుడు గుమ్మడి వరప్రసాద్ ఫిర్యాదు మేరకు సీతానగరం పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి జిల్లా ఎస్పీ నర్సంహ కిషోర్ ఆదేశాల మేరకు ఇన్చార్జి నార్త్ జోన్ డిఎస్పి పర్యవేక్షణలో ఎస్సై డి. రామ్ కూమార్ కేసు నమోదు చేయగా సీఐ మూర్తి కేసు దర్యాప్తు చేసి నిందితుల్ని అరెస్టు చేశామని వారిని రిమాండ్ కోసం కోర్టులో హాజరు పరుస్తామని సీఐ తెలిపారు.


# రహదారి భద్రతపై విస్తృత అవగాహన ప్రచారం



**– జిల్లా రవాణా అధికారి ఆర్ సురేష్**

**రాజమహేంద్రవరం, పెన్ పవర్,మర్చి 4:**నార్కోటిక్స్ కోఆర్డినేషన్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం నగరంలోని రవాణా కార్మికులకు మాదకద్రవ్యాల నివారణ, రహదారి భద్రత, బాధ్యతాయుత డ్రైవింగ్‌పై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ ప్రచారం ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి పరిధిలోని శ్రీ గణపతి ఆటో, అంబులెన్స్ యజమానుల, కార్మికుల సంఘం, అనం కళా కేంద్రం సమీపంలోని శ్రీ శివ గణేష్ కార్ టాక్సీ స్టాండ్, రైల్వే స్టేషన్ ఆటో , టాక్సీ స్టాండ్ యూనియన్, అలాగే ౼జ కాంప్లెక్స్ ఆటో వర్కర్స్ యూనియన్‌లలో జరిగింది. రవాణా రంగంలో పనిచేసే డ్రైవర్లు ప్రజల ప్రాణాలకు బాధ్యత వహించే స్థితిలో ఉంటారని, మాదకద్రవ్యాల వినియోగం సమాజానికి తీవ్రమైన ప్రమాదం కలిగిస్తుందని అధికారులు చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా రవాణా అధికారి ఆర్. సురేష్ మాట్లాడుతూ, మాదకద్రవ్యాలు, మద్యం సేవించి వాహనం నడపడం వల్ల జరిగే రోడ్డు ప్రమాదాలు కుటుంబాలకు, సమాజానికి, దేశానికి అపార నష్టాన్ని కలిగిస్తున్నాయని తెలిపారు. మోటార్ వాహన చట్టం 1988 లోని సెక్షన్ 185 ప్రకారం మద్యం సేవించి వాహనం నడిపితే విధించే శిక్షలు, జరిమానాలు లైసెన్స్ రద్దు వంటి చట్టపరమైన చర్యలపై ఆర్ సురేష్ వివరించారు. ఎన్ డి పి ఎస్ చట్టం కింద మాదకద్రవ్యాల కలిగి ఉండటం, రవాణా , పంపిణీ చేయడం వంటి నేరాలకు కఠినమైన శిక్షలు భారీ జరిమానాలు ఉంటాయని తెలియజేశారు. ఈ సందర్భంగా రవాణా కార్మికులకు మాదకద్రవ్యాలు లేని ఆరోగ్యకర జీవనశైలిని అవలంబించాల్సిన అవసరాన్ని, కుటుంబ బాధ్యతలను గుర్తుంచుకుని సురక్షిత డ్రైవింగ్ అలవాటు చేసుకోవాల్సిన ప్రాముఖ్యతను వివరించారు. మాదకద్రవ్యాల వల్ల ఆరోగ్య సమస్యలు, ఆర్థిక నష్టం, కుటుంబ విభేదాలు, రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్నాయని, ప్రజల్లో అవగాహన తో ఈ సామాజిక సమస్యను తగ్గించవచ్చని పేర్కొన్నారు.




## కోరుకొండ లక్ష్మీనరసింహస్వామి దర్శించుకున్న నీరుకొండ..





**ఆలయంలో ప్రత్యేక పూజలు..**

**కోరుకొండ, పెన్ పవర్, మార్చి4:** కోరుకొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు నీరుకొండ వీరన్న చౌదరి దర్శించుకున్నారు. బుధవారం సాయంత్రం స్వామివారి కల్యాణ మహోత్సవ ఆరవ రోజు స్వామివారి ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో భారతి జనతా పార్టీ నాయకులతో చీపురుపట్టే ఆలయాన్ని శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సభ్యులు నల్లమిల్లి సుబ్బారావు, తగరంపూడి గణపతి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు ఫేషియల్ అటెండెన్స్ తప్పనిసరి



**వై రామవరం, పెన్ పవర్, మార్చి 4 :** మండలంలో ఉపాధి హామీ ద్వారా పనిచేస్తున్న కూలీలకు ఫేషియల్ అటెండెన్స్ తప్పనిసరి అని ఎంపీడీవో కే. బాపన్న దొర తెలిపారు.

ఉపాధి హామీ పథకాన్ని వి బి జి రామ్ జీ పథకంగా మార్పు చేయడం జరిగిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ కూలీలకు ఫేషియల్ అటెండెన్స్ తప్పనిసరి చేస్తూ ఈనెల రెండవ తేదీ నుండి ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు. ఫేషియల్ అటెండెన్స్ పడకపోతే ఉపాయాన్ని డబ్బులు రావని ఆయన అన్నారు. గతంలో ఉపాధి హామీ పథకం అమలులో అనేక అవకతవకలు జరిగిన సంగతి తెలిసిందే. మేట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఏపీవో వరకు ఎవరి స్థాయిలో వారు ఉపాధి హామీ సొమ్ము కాజేసారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పుడు ఫేషియల్ అటెండెన్స్ పెట్టడంతో ఉపాధి హామీ సిబ్బంది గొంతుకలో పచ్చి వెలకాయ పడ్డట్టు అయిందని పలువురు అంటున్నారు. అదేవిధంగా అక్షర ఆంధ్ర ప్రోగ్రాం గురించి చర్చించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీవో సాయిబాబా సిబ్బంది పాల్గొన్నారు.

## అడ్డతీగల మండలంలో మోటార్ సైకిల్ 'ఢీ' కొట్టడంతో గేదె మృతి, వాహనదారునికి తీవ్ర గాయాలు...



**అడ్డతీగలం, పెన్ పవర్,మార్చ్:04:**అడ్డతీగల మండలం చేనుపాకలు గ్రామ నడిబొడ్డులో బుధవారం మోటార్ సైకిల్ ప్రమాదం చోటుచేసుకుంది. రోడ్డుపై తిరుగుతున్న గేదెను మోటార్ సైకిల్ ఢీకొనడంతో, గేదె అక్కడికక్కడే మృతి చెందింది.

ప్రమాదంలో మోటార్ సైకిల్ నడుపుతున్న కుంజం. అర్జున్ అనే వ్యక్తి తీవ్ర గాయాలపాలయ్యాడు. అతడు రోడ్డుపై పడిపోయాడు, స్థానికులు వెంటనే అతడిని అడ్డతీగల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. ప్రస్తుతం అతడి పరిస్థితి స్థిరంగా ఉన్నట్లు తెలుస్తోంది. రాజవొమ్మంగి నుంచి అడ్డతీగల మీదుగా మారేడుమిల్లి వెళ్తున్న మోటార్ సైకిల్ అదుపు తప్పడంతో, ఈ ప్రమాదం జరిగిందని ప్రాథమికంగా తెలుస్తోంది. రోడ్డు పక్కన గేదెలు తిరగడం, వాహనాల వేగం కారణంగా ఇలాంటి ప్రమాదాలు తరచూ జరుగుతున్నాయని, స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అడ్డతీగల పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మాస్టర్ మైండ్స్ విద్యార్థులకు హనుమాన్ చాలీసా పారాయణ ప్రశంస పత్రం..



**కోరుకొండ, పెన్ పవర్, మార్చ్4:**కోరుకొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి కళ్యాణ మహోత్సవాలు పురస్కరించుకుని మార్చి ఒకటో తారీకు ఆదివారం నాడు శ్రీవల్లి దేవ సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణ మండపం నందు సిహెచ్ వివిస్ నాగభూషణం వారి మార్గదర్శకత్వం లో జరిగిన సహస్త్ర గల ఏకాదశ సహస్ర హనుమాన్ చాలీసా పారాయణం మహా యజ్ఞం కార్యక్రమం నందు 1008 మంది చిన్నారులతో కలిసి రాగ యుక్తంగా ఏకకంఠముతో హనుమాన్ చాలీసాను 11 పర్యావములు అలపించినందుకు గాను కోరుకొండ మాస్టర్ మైండ్ స్కూల్ విద్యార్థులకు అభినంద ప్రశంసా పత్రం స్కూల్ టీచర్స్ అందజేశారు.

# గంజాయి అక్రమ రవాణాకు పాల్పడుతున్న 04 వ్యక్తులను అరెస్ట్ 02 పరార్.






**గోకవరం పెన్ పవర్ మార్చి 04 :--**గోకవరం సమీపంలో అక్రమగంజాయి రవాణా చేస్తున్నా వ్యక్తులను ఈరోజు అరెస్ట్ చేశారు. 59 కేజీల గంజాయి ఒక షిఫ్ట్ కారును స్వాధీనం చేసుకుని నలుగురు వ్యక్తులను అరెస్ట్ చేశామని మరో ఇద్దరు పరార్ లో ఉన్నారని మీడియా ముందు ప్రవేశపెట్టారు. అరెస్టు చేసిన వారిలో 1.కత్తుల ప్రతాప్ రెడ్డి,2.కొండల శ్రీ కృష్ణ రెడ్డి,3.హవా సింగ్,4. పవన్ కుమార్ లను అరెస్ట్ చేయగా 5,పంగి శ్రీధర్, 6గణపతి లు పరార్ లో ఉన్నట్లు తెలిపారు. అయితే గోకవరం కింగ్స్ డాబా సమీపంలో ఒక షిఫ్ట్ కారులో అక్రమ గంజాయి రవాణా జరుగుతుందని పోలీసులకు అందిన సమాచారం మేరకు గోకవరం పోలీసులు దాడి చేశారు ఈ దాడిలో 59 కేజీల గంజాయి ఒక షిఫ్ట్ కారును స్వాధీనం చేసుకుని నలుగురు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు కోరుకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్ వి వి ఎస్ మూర్తి తెలిపారు.ఈ గంజాయి రవాణా చేసినవారిని అదుపులోకి తీసుకోవడంతో పలు విషయాలు వెలుగులోకి వచ్చాయాని ముద్దాయిలు పోలవరం జిల్లా రంపచోడవరం మండలం పరిసర ప్రాంతాల్లో ఇద్దరు వ్యక్తులు కొనుగోలు చేసి విక్రయిస్తున్నట్లు చెప్పారు ఒరిస్సా రాష్ట్రం చిత్రాడ నుండి గంజాయిని కొనుగోలు చేసి ఇతర రాష్ట్రాలకు తరలించి విక్రయిస్తున్నట్లు తెలిసిందన్నారు వారి వద్ద నుండి ఈ గంజాయిని పలుమార్లు రవాణా చేసినట్లు తెలిసిందని చెప్పారు.గతంలో ఈ ఇద్దరి వ్యక్తుల పై గోకవరం పోలీస్ స్టేషన్లో కేసులు నమోదయాయని తెలిపారు. ఈ అక్రమ గంజాయి రవాణా దారులు జగ్గంపేట గోకవరం ఈ రెండు మార్గాలను ఎంచుకొని ఈ అక్రమ రవాణా చేస్తున్నట్లు సమాచారం సేకరించమని అదేవిధంగా పోలీసుల ప్రత్యేకంగా నిఘ వ్యవస్థ పనిచేస్తుందని అన్నారు ఎవరైనా ఈ అక్రమ గంజా రవాణా చేస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.



# “మీ భూమి మీ హక్కు” కార్యక్రమంలో గిరిజన రైతులకు పట్టాల పంపిణీ



**గంగవరం, పెన్ పవర్ మార్చి 4 :**పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గంలోని గంగవరం మండలం ఎండపల్లి పంచాయితీ చిన్న అడ్డపల్లి గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన “మీ భూమి మీ హక్కు” కార్యక్రమం కింద రీ సర్వే పూర్తయిన గిరిజన రైతులకు రాజముద్రతో కూడిన పట్టాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం గురించి మండల ఆర్ఐ లక్ష్మణ్ రావు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో అమలు చేస్తున్న ఈ కార్యక్రమం ద్వారా భూముల రీ సర్వే పూర్తిచేసి రైతులకు హక్కుల పత్రాలు అందజేస్తున్నట్లు చెప్పారు. చిన్న అడ్డపల్లి గ్రామంలో మొత్తం 25 మంది గిరిజన రైతులకు కొత్త పట్టాలను అందజేసినట్లు తెలిపారు. రీ సర్వే పూర్తయిన ప్రతి రైతుకు ప్రతినెల రాజముద్రతో కూడిన పట్టాలను అందజేస్తామని పేర్కొన్నారు. ఇంకా రీ సర్వే పూర్తి కాని భూములను వేగవంతంగా సర్వే చేసి అర్హులైన గిరిజన రైతులకు కొత్త పట్టాలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. భూముల వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేసి రైతులకు త్వరితగతిన హక్కు పత్రాలు అందేలా చర్యలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బండారు రామలక్ష్మి, ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి, టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు పల్లాల వెంకటరెడ్డి, రాష్ట్ర తెలుగు రైతు ప్రతినిధి కనిగిరి రాంబాబు, మాజీ జెడ్పీటీసి మద్దేటి వెంకటరెడ్డి, మాజీ ఎంపీపీ డాక్టర్ తీగల ప్రభ, ప్రధాన కార్యదర్శి కనిగిరి సుభాష్, పిసా ఉపాధ్యక్షులు, గ్రామ పెద్దలు, వీఆర్వో సారపు వెంకన్న దొర, సీనియర్ అసిస్టెంట్ రాజేశ్వరి, వీఆర్ఏ బాలబ్బాయి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి






**సబ్ డి ఎఫ్ ఓ సుబ్బారెడ్డి**

**గంగవరం, పెన్ పవర్, మార్చి 4:**మండలంలోని గౌరగొమ్మి బడదాం వేము లోవ గ్రామాల మధ్యలో పెద్దపులి సంచరిస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అటవీ శాఖ అడ్డతీగల సబ్ డి ఎఫ్ ఓ సుబ్బారెడ్డి సూచించారు. గత రెండు రోజులుగా మండలంలోని కుసుమరాయి కొమరవరం గ్రామాల మధ్య సంచరించిన పెద్దపులి మంగళవారం రాత్రి గంగవరం మీదుగా లక్కొండ గౌర్ర గొమ్మి గ్రామాల వైపు తరలి వెళ్ళింది. పులి సంచారం జరిగిన ప్రాంతాలను అటవీ శాఖ సిబ్బంది పరిశీలించి పులి సంచారాన్ని నిర్ధారించారు. పెద్దపులికి అమర్చిన జియో ట్యాగ్గింగ్ ఆధారంగా బుధవారం రాత్రికి వేము లోవ అటవీ ప్రాంతంలో సంచరిస్తున్నట్లు సమాచారం అందరంతో అటవీ శాఖ సిబ్బంది వేము లోవ ప్రాంతానికి తరలి వెళ్లారు. అడ్డతీగల సబ్ డి ఎఫ్ ఓ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో 4 ప్రత్యేక బృందాలు పెద్దపులి సంచారాన్ని పరిశీలిస్తున్నారు. నాగార్జునసాగర్ పులిల సంరక్షణ కేంద్రం సిబ్బందితో కూడిన ప్రత్యేక బృందాలు గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. ఇది ఇలా ఉండగా మండల సరిహద్దు ప్రాంతం మొల్లేరు మల్లవరం తదితర ప్రాంతాలకు రాజమహేంద్రవరం డిఎఫ్ఓ ఆధ్వర్యంలోని ప్రత్యేక బృందాలు పెద్దపులి సంచారంపై నిఘా ఉంచారు. గత పది రోజులుగా పోలవరం జిల్లాలో అటవీ శాఖ సిబ్బందికి గిరిజనులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్న పెద్దపులిని బంధించి సురక్షిత ప్రాంతాలకు తరలించాలని గిరిజనులు ప్రజా ప్రతినిధులు వివిధ పార్టీల నాయకులు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ప్రభుత్వాన్ని కోరుచున్నారు.

# పెద్దాపురం ఆర్డీవోగా శ్రీధర్ బాధ్యతలు స్వీకరణ



**పెద్దాపురం, పెన్ పవర్, మార్చి 3 :** పెద్దాపురం ఆర్డీవోగా ఎన్. శ్రీధర్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో అడ్మినిస్ట్రేటర్ గా పనిచేస్తున్న ఆయనను పెద్దాపురం ఇంచార్జ్ ఆర్డీవోగా బదిలీ చేస్తూ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం ఇక్కడ ఆర్డీవోగా పనిచేస్తున్న కత్రెడ్డి శ్రీరమణిని రాష్ట్ర ప్రభుత్వం సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. పెద్దాపురం ఆర్డీవోగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం స్థానిక విలేఖర్లతో ఆర్డీవో శ్రీధర్ మాట్లాడుతూ రెవెన్యూ సబ్ డివిజన్ పరిధిలోని ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇస్తానని అన్నారు. ఈ సందర్భంగా పెద్దాపురం తహసీల్దార్ సిహెచ్.వెంకటలక్ష్మి, డివిజన్ పరిధిలోని పలు మండలాల తహసీల్దారులు, ఆర్డీవో కార్యాలయ సిబ్బంది ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# విద్యుత్ ఘతానికి గురయిన స్కూలు విద్యార్ధులకు మాజీ ఎంపీ మార్గాని భరత్ పరామర్శ




**రాజమహేంద్రవరం పెన్ పవర్ పెన్ పవర్ మార్చి 4:**స్థానిక ట్రైనింగ్ కాలేజీ ప్రాంగణంలో ఉన్న స్కూల్ లో తొమ్మిదవ తరగతి చదువుతున్న ఇద్దరు విద్యార్థులు బుధవారం విద్యుత్ ఘాతానికి గురయ్యారు. వీరు దానవాయిపేట సురక్ష హాస్పిటల్ లో యన్ రమేష్, దివాన్ చెరువు కేశవ హాస్పిటల్ లో ఉజ్వల ఈశ్వర సాయి చికిత్స పొందుతున్నారు. స్కూల్ జరుగుతున్న సమయంలో ఇద్దరు పిల్లలు మామిడికాయలు కోయడానికి బయటకు వచ్చి అధ్యాపకులు తిడతారని గోడ దూకే క్రమంలో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ షాక్ కు గురి అయ్యి తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్నారు. విద్యా శాఖ అధికారులు పది వేల రూపాయలు వైద్య ఖర్చులకు ఇచ్చి వెళ్లిపోయారని బాధితుల తల్లి తండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. తాము ప్రతిపక్ష హోదాలో తెలుసుకుని వస్తె తప్ప గుట్టు చప్పుడు కాకుండా చుస్తున్న ప్రభుత్వ తీరు పై భరత్ మండిపడ్డారు. జిల్లా విద్యాశాఖాధికారి తో మాట్లాడి ఈ పిల్లలకు ప్రభుత్వం తరపున వైద్య సహాయం అందించాలని లేకపోతే ఊరుకునేది లేదని హెచ్చరించారు.

వెంటనే స్పందించి ఈ విద్యార్థులకు అండగా ప్రభుత్వం నిలబడాలని భరత్ డిమాండ్ చేసారు. బాధిత విద్యార్థులను సహాయపడడంలో పీత రామకృష్ణ , వంగల మహాలక్ష్మి, దుర్గారావు, 29 వార్డు ఇంచార్జి మునీశ్వరరావు, రేగుళ్ళ శ్రీధర్ భరత్ ప్రసంశించారు.

# పెరంభులూరులో ఐక్యూ యాప్‌కు తొలి బహుమతి





**కాజులూరు, పెన్ పవర్, ఫిబ్రవరి 4:**పెరంభ్లూర్ లోని శ్రీరామకృష్ణ ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం నిర్వహించిన సాంకేతిక ప్రదర్శనల్లో 17 కళాశాలల నుంచి మొత్తం 270 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రభ సీనియర్ జర్నలిస్టు కేసన గంగరాజు కుమారుడు కె. హేమంత్ రూపొందించిన “ఐక్యూ యాప్” ప్రదర్శనకు తొలి బహుమతి లభించింది. వివిధ వినూత్న ప్రాజెక్టుల మధ్య హేమంత్ ప్రాజెక్టు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ యాప్‌ను చెన్నై స్థానిక ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించగా, కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. హేమంత్ తల్లిదండ్రులు కూడా ఆనందం వ్యక్తం చేస్తూ, అతని కృషి ఫలించినందుకు గర్వంగా ఉందని తెలిపారు.

# రెక్కల కష్టం అగ్నిపాలు

**కన్నీటి సంద్రంలో బాధితులు**

**అండగా నిలిచిన నిమ్మకాయల రంగనాగ్**

**పెద్దాపురం, పెన్ పవర్, మార్చి 4:** పెద్దాపురం పట్టణ పరిధిలోని దర్గా సెంటర్ వద్ద మంగళవారం రాత్రి సంభవించిన భారీ అగ్నిప్రమాదంలో రెండు ఫర్నిచర్ తయారీ దుకాణాలు పూర్తిగా దగ్ధమయ్యాయి. ఈ ప్రమాదంలో దుకాణాల్లో ఉన్న విలువైన కలప, ఫర్నిచర్ తయారీ యంత్రాలు, ఇతర సామగ్రి పూర్తిగా బూడిదయ్యాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చినప్పటికీ, అప్పటికే భారీగా నష్టం వాటిల్లింది. ఈ ప్రమాదంలో సుమారు రూ. 10 లక్షల రూపాయల మేర ఆస్తి నష్టం సంభవించినట్లు అంచనా వేశారు. విషయం తెలిసిన వెంటనే కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు నిమ్మకాయల రంగనాగ్ బుధవారం ఘటనా స్థలాన్ని సందర్శించి, ప్రమాదం జరిగిన తీరును పరిశీలించి, బాధితులను ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన బాధితులను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని, నష్టపోయిన వ్యాపారులకు తగిన పరిహారం అందేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రంధి సత్యనారాయణ, నూనే రామారావు, మహమ్మద్ అరీఫ్ అలీ, పెదకాపు, అనివిళ్ళ శాస్త్రి, మార్ని చిన్న, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా హింసపై ఐక్యంగా పోరాడాలి




**పెద్దాపురం, పెన్ పవర్, మార్చి 4 :** స్త్రీలపై జరుగుతున్న అన్ని రకాల హింసలకు వ్యతిరేకంగా మహిళలు ఐక్యంగా పోరాడాలని ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు పిలుపునిచ్చారు. బుధవారం పెద్దాపురం మండలం పులిమేరు గ్రామంలో ప్రగతిశీల మహిళా సంఘం (స్త్రీ విముక్తి) ఆధ్వర్యంలో నిర్వహించిన సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. అమెరికా, యూరప్ దేశాల్లో మహిళలు ప్రాణ త్యాగాలతో సాధించుకున్న ఎనిమిది గంటల పనిదినం, ఇతర హక్కులను నేటి పాలకవర్గాలు కాలరాస్తున్నాయని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం మనువాద భావజాలంతో మహిళలను వంటింటికే పరిమితం చేసే కుట్ర చేస్తోందని, రాష్ట్ర ప్రభుత్వం పది గంటల పని దినం, నైట్ షిఫ్ట్‌ల వంటి వ్యతిరేక విధానాలను తెస్తోందని ఆరోపించారు. మద్యం, డ్రగ్స్, గంజాయి నియంత్రణలో ప్రభుత్వం విఫలమైందని, దీనివల్ల నేరాలు పెరిగి పసిపిల్లల నుంచి వృద్ధుల వరకు రక్షణ లేకుండా పోతోందని జిల్లా నాయకురాలు రెడ్డి దుర్గాదేవి ఆందోళన వ్యక్తం చేశారు. సమాన పనికి సమాన వేతనం కల్పించాలని, పితృస్వామ్య పోకడలను నశింపజేయాలని, మహిళా హక్కుల రక్షణకు ప్రతీ ఒక్కరూ నడుం బిగించాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీఆర్‌సీఎస్ జిల్లా అధ్యక్షుడు వల్లూరి రాజబాబు, ఏఐఎఫ్ టీయూ నాయకులు కుంచె అంజిబాబు, పీడీఎస్‌యూ నాయకులు కడితి సతీష్, మహిళా సంఘం నేతలు పైడిమల్ల యమున, నూకరత్నం తదితరులు పాల్గొన్నారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District, Andhrapradesh -533003 Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com

# రంగంలోకి దిగిన ఏకసభ్య కమిషన్

**తిరుమల, మార్చి 4, పెన్ పవర్:**
తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో వాడే నెయ్యి కల్తీ వ్యవహారం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ వ్యవహారంపై మరింత లోతైన విచారణ కోసం, భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా చూడటం కోసం విశ్రాంత ఐఏఎస్ అధికారి దినేష్ కుమార్ నేతృత్వంలో ఏకసభ్య కమిషన్‌ను ఏర్పాటు చేసింది. ఈ కమిషన్ ఇప్పుడు తన విచారణను వేగవంతం చేసింది. తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ)కి సరఫరా అయిన నెయ్యిలో జంతువుల కొవ్వు కలిసిందన్న నివేదిక బయటకు రావడంతో కోట్లాది మంది భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయి. ఈ అంశంపై ఇప్పటికే సిట్, సిబిఐ విచారణలు చేశాయి. వాటిని ఆధారంగా చేసుకుని గత ప్రభుత్వ హయాంలో నెయ్యి సేకరణ విధానాలు, టెండర్ల ప్రక్రియ, నాణ్యత పరీక్షల్లో జరిగిన లోపాలను వెలికితీయడానికి ప్రభుత్వం దినేష్ కుమార్ కమిషన్‌ను నియమించింది. దినేష్ కుమార్ కమిషన్ కేవలం కల్తీ జరిగిందా లేదా అని తేల్చడానికే పరిమితం కాకుండా, వ్యవస్థాగత మార్పులపై దృష్టి సారించనుంది. తక్కువ ధరకే నెయ్యి సరఫరా చేసేందుకు కంపెనీలు ఎలా ముందుకు వచ్చాయి? నిబంధనల ఉల్లంఘన జరిగిందా? అన్నది పరిశీలిస్తుంది. టీటీడీ ల్యాబ్‌లలో పరీక్షలు ఎందుకు విఫలమయ్యాయి? సరఫరాదారులు పంపిన నమూనాలను నిశితంగా ఎందుకు పరిశీలించలేదు? లాంటి అనేక అంశాలను సమీక్షిస్తుంది. గత బోర్డు నిర్ణయాల్లో రాజకీయ ఒత్తిళ్లు ఏమైనా ఉన్నాయా అన్న కోణంతో పాటు భవిష్యత్తులో నెయ్యి సేకరణ ఎలా ఉండాలి? స్వచ్ఛమైన ఆవు నెయ్యిని సేకరించేందుకు అత్యుత్తమ మార్గాలేవి? అనే అంశాలపై నివేదిక ఇవ్వనుంది. కమిషన్ ఇప్పటికే తన కార్యకలాపాలను ప్రారంభించింది. తిరుమల చేరుకున్న దినేష్ కుమార్, నెయ్యి ట్యాంకర్ల రికార్డులు, మార్కెటింగ్ విభాగం ఫైళ్లను కమిషన్ క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. గత ఐదేళ్లలో నెయ్యి సరఫరా చేసిన కాంట్రాక్టర్ల వివరాలు, వారి అర్హతలు, అప్పట్లో టీటీడీ అధికారులు తీసుకున్న నిర్ణయాలపై ఆరా తీస్తున్నారు. ముఖ్యంగా, రివర్స్ టెండరింగ్ పేరుతో నాణ్యతను పక్కన పెట్టి ధరకే ప్రాధాన్యత ఇవ్వడం వల్లనే ఈ సమస్య తలెత్తిందా అన్నది కమిషన్ ప్రధానంగా విశ్లేషిస్తోంది. ఈ కమిషన్ ఏర్పాటుపై ప్రతిపక్షాల నుండి కొన్ని విమర్శలు వ్యక్తమయ్యాయి. ఇప్పటికే సిట్ విచారణ జరుగుతుండగా, మళ్లీ ఐఏఎస్ కమిషన్ అవసరమా అన్నది వారి ప్రశ్న. అయితే, సిట్ అనేది క్రిమినల్ కోణంలో ఎవరు నేరం చేశారనేది విచారిస్తుంది, కానీ దినేష్ కుమార్ కమిషన్ పరిపాలనాపరమైన లోపాలను సరిదిద్దడానికి

ఉద్దేశించినదని ప్రభుత్వం క్లారిటీ ఇచ్చింది. దినేష్ కుమార్ కమిషన్ ఇచ్చే నివేదిక టీటీడీ చరిత్రలో అత్యంత కీలకం కానుంది. కేవలం నిందితులను శిక్షించడమే కాకుండా, రాబోయే రోజుల్లో తిరుమలకు నెయ్యి సరఫరా చేసే కంపెనీలకు కఠినమైన నిబంధనలు, అత్యాధునిక ల్యాబ్ పరీక్షలు, పారదర్శకమైన సేకరణ విధానాలను ఈ కమిషన్ సూచించనుంది. ఈ విచారణ ద్వారా వాస్తవాలు బయటకు వచ్చి, శ్రీవారి ప్రసాదానికి మళ్లీ పూర్వ వైభవం లభిస్తుందని భక్తులు ఆశిస్తున్నారు

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పో. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## హైదరాబాద్ కు గంటన్నర లోపే...

**విజయవాడ, మార్చి 4, పెన్ పవర్:** తెలంగాణ రాష్ట్రంలోని ఫ్యూచర్ సిటీ నుంచి ఏపీ రాజధాని అమరావతి మధ్య ప్రతిపాదిత గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వేకు సమాంతరంగా అత్యాధునిక సెమీ బుల్లెట్ ట్రైన్ రానుంది. ఇది అందుబాటులోకి వస్తే హైదరాబాద్ నుంచి అమరావతికి గంటన్నరలో దూసుకెళ్లొచ్చు. హైదరాబాద్ నుంచి చెన్నైకు కేవలం 3 నుంచి 3.30 గంటల్లోనే చేరుకోవచ్చు. మార్గంలో సెమీ బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టు పనులు ప్రారంభానికి వేగంగా అడుగులు పడుతున్నాయి. హైస్పీడ్ కారిడార్ అలైన్‌మెంట్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం చేసిన సూచనలతో ప్రాజెక్టు స్వరూపమే పూర్తిగా మారిపోయింది. గతంలో పేర్కొన్న రూట్‌కు బదులు ప్రస్తుతం నిర్మించే గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వే పక్కనుంచే రైల్వేలైన్ వేయాలని రాష్ట్ర ప్రభుత్వం కోరింది. ప్రభుత్వం ప్రతిపాదనకు రైల్వేశాఖ పచ్చజెండా ఊపింది. దీంతో హైదరాబాద్ నుంచి అమరావతి మీదుగా చెన్నైకు వెళ్లే హైస్పీడ్ రైలుకు మిర్యాలగూడ మీదుగా సాగే కొత్త మార్గంలో ప్రాథమిక సర్వే పూర్తిచేసి, అలైన్‌మెంట్ డ్రాఫ్ట్‌ను రైల్వే బోర్డు సిద్ధం చేసింది. హైదరాబాద్ టూ చెన్నై హైస్పీడ్ రైల్వే ప్రాజెక్టు పూర్తయితే.. ఏపీ, తెలంగాణ రాజధానుల మధ్య దూరం సగానికిసగం తగ్గుతుంది. ప్రస్తుతం రైలులో హైదరాబాద్ నుంచి విజయవాడ వెళ్లాలంటే ఐదు గంటల సమయం పడుతుంది. అదే సెమీ బుల్లెట్ ట్రైన్ అందుబాటులోకి వస్తే గంటన్నర సమయంలోనే హైదరాబాద్ నుంచి ఏపీ రాజధానికి చేరుకోవచ్చు. ఇదిలాఉంటే.. ఒకే కారిడార్‌లో రోడ్డు, రైలు మార్గాలు ఉండటం వల్ల లాజిస్టిక్స్ ఖర్చు భారీగా తగ్గుతుంది. సెమీ బుల్లెట్ ట్రైన్ గంటకు 250 కిలోమీటర్ల పైచిలుకు వేగంతో దూసుకుపోయేలా టెక్నాలజీని వినియోగిస్తారు. దీంతో ఈ కారిడార్‌ను నేరుగా చెన్నై వరకు పొడిగించడం ద్వారా హైదరాబాద్ టూ చెన్నైకు మూడు నుంచి మూడున్నర గంటల్లోనే చేరుకోవచ్చు. ఈ ప్రాజెక్టు నిర్మాణాన్ని రాబోయే ఐదేళ్లలోపు పూర్తి చేయాలని పక్కా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. డీపీఆర్ పూర్తయిన వెంటనే ఏపి గ్రామాల మీదుగా అలైన్‌మెంట్ వెళ్తుందనే కచ్చితమైన వివరాలతో త్వరలో నోటిఫికేషన్లు వెలవడే అవకాశం ఉంది.

## అప్పలరాజుకు దూరమౌతున్న కేడర్

**శ్రీకాకుళం, మార్చి 4, పెన్ పవర్:** మాజీమంత్రి సీదిరి అప్పలరాజుకు.. ఏపీ రాజకీయాల్లో ఫైర్ బ్రాండ్ అని పేరు. 2019లో పలాస నుంచి మొదటిసారి ఎమ్మెల్యేగా గెలిచినా.. జగన్ కేబినెట్‌లో కీలక శాఖ దక్కించుకున్నారు. అప్పట్లో మంత్రివర్గ పునర్ వ్యవస్థీకరణలోనూ పదవి నిలబెట్టుకున్నారు. జగన్‌కి నమ్మినబంటులా ఉంటూ వస్తున్న ఆయన.. అధినేతపై ఎవరు విమర్శలు చేసినా.. వెంటనే కౌంటర్ ఎటాక్ చేస్తుంటారు. అలాంటి నాయకుడిపై ఇప్పుడు సొంత పార్టీలోనే ఇబ్బందులు ఎదురవతున్నాయా అనే ప్రచారం జరుగుతోంది. పార్టీలో లుకలుకలతో ఆయన సర్దుబాటు కావడం లేదట. అసమ్మతి నేతలు ఆయనకు మరింత తలపోటుగా మారారనే గుసగుసలు వినిపిస్తున్నాయ్. తన గెలుపులో కీలకంగా వ్యవహరించిన నేతలను.. సీదిరి పక్కన పెట్టారనే చర్చ ఎప్పటి నుంచో వినిపిస్తోంది. ఓ కోటరీని నమ్ముకొని.. దాని మధ్యలోనే ఉండిపోయారనే విమర్శలు వినిపిస్తున్నాయ్. దువ్వాడ శ్రీకాంత్‌తో పాటు.. దువ్వాడ హేంబాబు చౌదరి, మాజీ మున్సిపల్ చైర్మన్ కోత పూర్ణచంద్రరావు లాంటి సీనియర్ నేతలు.. వైసీపీని విడిచి వెళ్లిపోయింది కూడా సీదిరి తీరు నచ్చకే అనే చర్చ కూడా జరుగుతోంది. ఐతే ఈ ప్రభావం గత ఎన్నికల్లోనూ కనిపించింది. గత ఎన్నికల్లో గౌతు శిరీష చేతుల్లో భారీ పరాభవాన్ని మూటగట్టుకున్నారు సీదిరి. ఐతే ఓటమి తర్వాత కూడా ఆయనలో ఎలాంటి మార్పు కనిపించడం లేదని.. పలాస నేతల్లో చర్చ జరుగుతోంది. రాష్ట్ర రాజకీయాలపై ఎప్పటికప్పుడు స్పందించే సీదిరి.. నియోజకవర్గంలో మాత్రం పార్టీని పట్టించుకోవడం లేదని.. తన చుట్టూ ఉన్న వారితోనే పార్టీని నడపాలని చూస్తున్నారని ఫ్యాన్ పార్టీ నేతల్లో ఆగ్రహం కనిపిస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో వైసీపీలో కీలకంగా ఉన్న ప్రస్తుత మున్సిపల్ చైర్మన్ బల్లగిరిబాబు, మరో సీనియర్ నేత దువ్వాడ శ్రీధర్ కూడా తిరుగుబాటు బావుటా ఎగురవేశారు. ఇలా సీదిరి తీరు నచ్చక.. నేతలంతా ఒక్కొక్కరిగా దూరం అవుతున్నారనే గుసగుసలు పలాసలో జోరుగా వినిపిస్తున్నాయ్. పార్టీ కోసం కష్టపడే వారిని.. సీదిరి అప్పలరాజు కనీసం పట్టించుకోవడం లేదంటూ.. వైసీపీ కార్యకర్తలు బహిరంగంగానే విమర్శలు గుప్పించే పరిస్థితులు కనిపిస్తున్నాయనే టాక్ నడుస్తోంది. వైసీపీలో కీలక నేతగా ఉన్న దువ్వాడ శ్రీధర్.. సీదిరికి వ్యతిరేకంగా ఓ గ్రూప్ క్రియేట్ చేస్తున్నారు. పలాస ఉద్యమాన్ని ఎత్తుకున్నారు. పలాసను జిల్లా చేయాలంటూ జేఏసీ ఏర్పాటుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇవన్నీ.. మాజీమంత్రి సీదిరి అప్పలరాజుకు తలపోటుగా మారాయనే చర్చ జరుగుతోంది. అటు పార్టీ అసలే కష్ట కాలంలో ఉంది. ఇలాంటి సమయంలో నేతలంతా ఒక్కొక్కరుగా దూరం అవుతుండడంతో.. కేడర్ కూడా డీలా పడిపోతోందట. సీదిరి దూకుడు రాజకీయాలతో.. అసలుకే మోసం వస్తుందని.. కార్యకర్తలు వాళ్లలో వాళ్లు చర్చించుకున్నారని తెలుస్తోంది. పార్టీలో గ్రూప్‌ల గోల ఎక్కువ అయితే.. ఎన్నికల నాటికి మరింత ఇబ్బంది అవుతుందని.. అందరిని కలుపుకొని వెళ్లినప్పుడే రాజకీయంగా గౌతు కుటుంబాన్ని ఢీకొట్టే అవకాశం ఉంటుందని.. ఫ్యాన్ పార్టీలో మరికొందరు నేతలు సూచిస్తున్నారు.

## ఎమ్మెల్యే వర్సెస్ ఎంపీ

**విజయవాడ, మార్చి 4, పెన్ పవర్:** :తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు, విజయవాడ పార్లమెంటు సభ్యుడు కేశినేని చిన్నిల మధ్య మరోసారి రగడ మొదలయింది. దేవుడి ముందే చిల్లర తగవు పడటం మరింతగా ఇద్దరూ రాజకీయంగా దూరమయినట్లేనని చెబుతున్నారు. స్వామి వారికి సమర్పించే పట్టువస్త్రాలను అవమానించే విధంగా ప్రవర్తించారని ఇరు వర్గాలు ఆరోపించుకుంటున్నాయి. తిరువూరులో ఎమ్మెల్యే కొలికపూడి.. ఎంపీ కేశినేని చిన్ని మధ్య వివాదం రేగింది. గంపలగూడెంలోని నెమలి వేణుగోపాలస్వామి కళ్యాణం సందర్భంగా పట్టువస్త్రాలు ఎవరు సమర్పించాలనే విషయంలో వివాదం తలెత్తింది. ఇరువర్గాల మధ్య మాటల యుద్ధం.. తోపులాటజరగడంతో పోలీసులు సర్ది చెప్పి పంపాల్సి వచ్చింది. ఎంపీ కేశినేని చిన్ని పట్టువస్త్రాలు సమర్పించడానికి ప్రయత్నించగా అతని తలపై ఉన్న వస్త్రాలను కొలికపూడి శ్రీనివాసరావు లాక్కున్నారు. ఇద్దరి వ్యవహారంపై అర్చకులు సహా భక్తుల ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఇరువురు నేతలు గౌరవమైన పదవులలో ఉండి ఆలయంలో ఇవేం చిల్లర వేషాలు అంటూ భక్తుల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్వామి వారికి ఎవరో ఒకరు పట్టు వస్త్రాలు సమర్పించాలి కానీ, అక్కడ కూడా ఆధిపత్యం, రాజకీయాలు చేస్తే ఎలా అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇలాంటి చిల్లర తగాదాలతో ఇద్దరూ ప్రజల్లో పలుచన అవుతున్నారన్న భావన వ్యక్తమవుతుంది. ఇరువురు ఒకేసారి ఆలయంలోకి రావడంతో ఈ పరిస్థితి తలెత్తింది. రెండు వర్గాలకు చెందిన నేతలు తోపులాటలు ఆలయంలో చోటు చేసుకోవడం దురదృష్టకరమని అంటున్నారు. రాజకీయ నాయకులటీడీపీ అధిష్టానానికి తలనొప్పిగా ఇద్దరి వ్యవహారం మారింది. గతంలో అనేక సార్లు వీరిద్దరి మధ్య వివాదానికి చెక్ పెట్టాలని ప్రయత్నం చేసినా ఫలితం కనిపించడం లేదు. చంద్రబాబు హెచ్చరించినా ఫలితం లేదు. చంద్రబాబు మాత్రం సరైన సమయంలో నిర్ణయం తీసుకుంటామని చెబుతున్నారు. పార్టీ క్రమశిక్షణ కమిటీ కూడా వీరిద్దరి విషయంలో ఏమీ చేయలేక పోతుందని సొంత పార్టీ నుంచి కామెంట్స్ వినిపిస్తున్నాయి. ఇటీవల ఇరువురు నేతలు సోషల్ మీడియా వేదికగా రచ్చ చేసుకోవడంతో పార్టీ పరువు బజారున పడింది. ఇప్పుడు ఏకంగా ఆలయంలోనే ఘర్షణకు దిగడంతో ఇక తిరువూరు యుద్ధంలో ఏదో నిర్ణయం తీసుకోకపోతే పార్టీ వచ్చే ఎన్నికల్లో గెలిచే అవకాశాలు లేనట్లే కనిపిస్తున్నాయి.

# తమిళనాడుపై రోజా ఫోకస్



**తిరుపతి, మార్చి 4, పెన్ పవర్:**
ఏపీ రాజకీయాల్లో ఫైర్ బ్రాండ్ గా గుర్తింపు పొందిన రోజా ఇప్పుడు తమిళంపై ఫోకస్ పెట్టినట్లు కనిపిస్తున్నారు. ముఖ్యంగా అక్కడి డీఎంకే అధినేత స్టాలిన్ పుట్టినరోజు వేడుకలకు హాజరై సందడి చేశారు రోజా. డీఎంకేకు మద్దతుగా తన గళం వినిపించారు. సమాజంలో మహిళల అభ్యున్నతికి కృషి చేస్తున్న స్టాలిన్ సర్కార్ ను మరోసారి ఎన్నుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారుస్టాలిన్ అందిస్తున్న సంక్షేమ పథకాలను రోజా ఆకాశానికెత్తారు. ముఖ్యంగా తమిళనాడులో మహిళల ఆర్థిక భద్రత కోసం ప్రతినెలా వారి ఖాతాల్లో నేరుగా వెయ్యి రూపాయలు జమ చేయడం వంటి పథకాలు మహిళా సాధికారతకు నిదర్శనమని ఆమె కొనియాడారు. ఇదే తరుణంలో ఆంధ్రప్రదేశ్ రాజకీయాలను ప్రస్తావిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఏపీలో మహిళలకు నేరుగా నగదు అందిస్తామని హామీ ఇచ్చి రెండేళ్లు గడుస్తున్నా, ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని విమర్శించారు. తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ పట్ల ప్రజల్లో ఉన్న ఆదరణను చూసి ప్రతిపక్షాలకు భయం పట్టుకుందని రోజా వ్యాఖ్యానించారు. ఇటీవల మహిళల ఖాతాల్లో ఒకేసారి ఐదు వేల రూపాయలు జమ చేయడంతో విపక్ష నేతలకు ఏం చేయాలో పాలుపోవడం లేదని ఎద్దేవా చేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని తాను పూర్తిస్థాయిలో సమర్థిస్తున్నానని, దీనివల్ల కూలి పనులకు వెళ్లే పేద మహిళలకు, విద్యార్థులకు ఎంతో ఆర్థిక వెసులుబాటు కలుగుతుందని అభిప్రాయపడ్డారు. ఇంతటి గొప్ప మనసున్న నాయకుడిని తమిళ ప్రజలు భారీ మెజారిటీతో మళ్లీ గెలిపించుకోవాలని, సంక్షేమ పథకాల ద్వారా పొందుతున్న లబ్ధికి ప్రతిఫలంగా స్టాలిన్‌కు ఓటు వేసి రుణం తీర్చుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. ఒకవైపు ఏపీ రాజకీయాల్లో చురుగ్గా ఉంటూనే, తమిళ గడ్డపై డీఎంకే తరపున రోజా గళం విప్పడం ఇప్పుడు రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చకు దారితీసింది. యస్సార్ కాంగ్రెస్ పార్టీ తమిళనాడు ఎన్నికల్లో స్టాలిన్ పార్టీకి మద్దతుగా నిలవాలని చూస్తోంది. ఎందుకంటే తమిళనాడులో తెలుగు ప్రజలు అధికం. ఆపై రాయలసీమకు దగ్గరగా ఉంటుంది తమిళనాడు. ఈ క్రమంలో మరికొద్ది రోజుల్లో జరిగే ఎన్నికల్లో స్టాలిన్ పార్టీ గెలవాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలంగా కోరుకుంటుంది. కరుణానిధి ఉండే సమయంలో చంద్రబాబుతో ఆయనకు మంచి సంబంధాలు ఉండేవి. స్టాలిన్ విషయానికి వస్తే చంద్రబాబుతో మంచి సంబంధాలే కానీ.. కేంద్రంలో బిజెపితో టిడిపి ఉండడంతో స్టాలిన్ స్నేహానికి అడ్డంకిగా మారింది. అదే సమయంలో జగన్మోహన్ రెడ్డితో మంచి సంబంధాలు కొనసాగిస్తూ వచ్చారు స్టాలిన్. ఈ నేపథ్యంలో తమిళనాడు ఎన్నికల్లో స్టాలిన్ పార్టీకి మద్దతుగా ప్రచారం చేయాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నిర్ణయించినట్లు సమాచారం. బలం పెంచుకోవాలను కుంటున్న బిజెపి.. తమిళనాడులో బలం పెంచుకోవాలని చూస్తోంది భారతీయ జనతా పార్టీ. సార్వత్రిక ఎన్నికల్లో ఓటు షేర్ పెరిగింది ఆ పార్టీకి. సీట్ల పరంగా ఒక్కటి కూడా రాకపోయినా ఓట్ల పరంగా మాత్రం మెరుగుపడింది. అందుకే ఈసారి మిత్రులతో ముందుకు సాగాలని నిర్ణయించింది. ఎట్టి పరిస్థితుల్లో అధికార పార్టీకి ధీటుగా నిలబడాలని చూస్తోంది. ఏ అవకాశాన్ని జారవిడుచుకోవడం లేదు.. ఇటువంటి పరిస్థితుల్లో ఆచితూచి వ్యవహరిస్తోంది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ. ఏపీలో కూటమిపై విమర్శలు చేస్తుందే తప్ప.. కేంద్ర బిజెపిని పల్లెత్తు మాట అనడం లేదు. అయితే ఇప్పుడు తమిళనాడులో వైసిపి తీసుకున్న స్టాండ్ తో బిజెపి ఎలాంటి చర్యలకు దిగుతుందో చూడాలి. అయితే ఇప్పటివరకు కేంద్ర బిజెపి విషయంలో వైసీపీ సానుకూల నిర్ణయాలు తీసుకుంటూ వస్తోంది. లోక్సభ స్పీకర్ ఎంపిక నుంచి పార్లమెంట్లో ప్రవేశపెట్టి పలు బిల్లుల వరకు మద్దతు తెలిపింది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. అటువంటిది తమిళనాడులో డీఎంకే కూటమికి మద్దతు అంటే సాహసంతో కూడుకున్న పని. అయితే అది రోజా స్వయంగా తీసుకున్న నిర్ణయమా? పార్టీ తీసుకున్న నిర్ణయమా? అన్నది తెలియాల్సి ఉంది. ఒకవేళ రోజా సొంతంగా నిర్ణయం తీసుకుంటే మాత్రం వైసీపీని ఇరకాటంలో పెట్టినట్టే..

# ఉగాదికి ఏం జరగుతుంది...

**విజయవాడ, మార్చి 4, పెన్ పవర్:**
ఏపీలో కూటమి ప్రభుత్వం కొత్త నిర్ణయాలు దిశగా అడుగులు వేస్తోంది. అధికారంలోకి వచ్చి రెండేళ్లు అవుతున్న తరుణంలో సమూల మార్పులు తీసుకురావాలని భావిస్తోంది. ముఖ్యంగా పాలనలో విప్లవాత్మక మార్పులు ప్రారంభించాలని చూస్తోంది. అందులో భాగంగా ఒక కొత్త మంత్రిత్వ శాఖను తెరపైకి తెస్తోంది. సైన్స్ టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్ అనే కొత్త శాఖ రానున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఈ శాఖ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దగ్గరే ఉంది. అయితే దీని పేరిట ప్రత్యేక శాఖను ఏర్పాటు చేసి ఒక మంత్రికి బాధ్యతలు కట్టబెట్టె అవకాశం ఉంది. అయితే ఈ ఒక్క శాఖ కోసం మంత్రివర్గ విస్తరణ చేపడతారా? లేకుంటే భారీ ప్రక్షాళన దిశగా అడుగులు వేస్తారా? అన్నది తెలియాల్సి ఉంది. రేపు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ భేటీ ఉంది. ఈ సమావేశంలో మంత్రివర్గ విస్తరణకు సంబంధించి కీలక నిర్ణయం దిశగా అడుగులు వేసే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి ఉగాది నాటికి మంత్రివర్గ విస్తరణ ఉంటుందన్న ప్రచారం నడుస్తోంది. ప్రస్తుతం ఏపీ అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నాయి. మార్చి 7 వరకు కొనసాగనున్నాయి. తరువాత మంత్రివర్గ విస్తరణ పై ఒక క్లారిటీ రానుంది. కానీ అసెంబ్లీ లాబీల తో పాటు ఎమ్మెల్యేలు ఒకచోటకు చేరే క్రమంలో దీనిపైనే చర్చ నడుస్తోంది. ప్రముఖంగా ఓ ఐదుగురు పేర్లు వినిపిస్తున్నాయి. అయితే సమూల ప్రక్షాళన ఉంటుందన్న ప్రచారం మాత్రం నడుస్తోంది. టిడిపి నుంచి చాలామంది మంత్రులను తొలగించి కొత్త వారికి అవకాశం ఇస్తారని తెలుస్తోంది. అయితే ఇప్పటికే మెగా బ్రదర్ నాగబాబు కు మంత్రి పదవి ఖాయమని ఏనాడో తేలిపోయింది. అయితే కొత్తగా ఏర్పాటు చేసే సైన్స్ టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్ శాఖను ఆయనకు అప్పగించే అవకాశం ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సమావేశం రాజకీయంగా ఆసక్తికరంగా మారింది. హోలీ రోజున ఈ ఇద్దరు లంచ్ మీటింగ్ ఏర్పాటు చేసుకోవడానికి గల కారణాలపై అనేక రకాలుగా చర్చ జరుగుతుంది. కేవలం నామినేటెడ్ పోస్టులు, పాలనాపరమైన విషయాలపై చర్చించడానికి ఈ భేటీ జరిగిందని ఎవరూ అనుకోవడం లేదు. బలమైన కారణం ఉంటుందనే భావిస్తున్నారు. తిరుమల లడ్డూ వ్యవహారం ప్రధానంగా కూటమి ప్రభుత్వానికి ఇబ్బందిగా మారిందని సొంత పార్టీ నేతలే అభిప్రాయపడుతున్నారు. అనవసరంగా లడ్డూను పొడిగించి దానిని తెగే వరకూ టీడీపీ నాయకత్వమే లాగుతున్నారని సొంత పార్టీ నేతల నుంచి విమర్శలు వినిపిస్తున్నాయి. దీనికి తోడు తాజాగా తిరుమలకు సంబంధించిన అనేక విషయాలు సోషల్ మీడియాలో నెట్టింట్ కనిపించడం, దానిపై ఎవరూ ఎటువంటి ప్రకటన చేయకపోవడంతో అది కూడా తమ ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తుందని భావిస్తున్నారు. అందుకోసమే ప్రధానంగా ఈ సమావేశం జరుగుతుందని తెలిసింది. ప్రభుత్వాన్ని బద్నాం చేయడానికి అనేక రకాలుగా ప్రయత్నాలు చేస్తారని, ప్రజల్లోకి మాత్రం కూటమి ప్రభుత్వం పట్ల ప్రజల్లో వ్యతిరేకత వ్యక్తమవుతుందన్న అభిప్రాయం కూడా నేతల్లో కలుగుతుంది. అనవసరంగా రాద్ధాంతం చేయకుండా దీనికి ఫుల్ స్టాప్ ఎలా పెట్టాలి? ఎండ్ కు ఎలా తీసుకెళ్లాలన్న దానిపైనే చంద్రబాబు, పవన్ కల్యాణ్ ల మధ్య చర్చ జరిగే అవకాశముందని పార్టీ నేతలు చెబుతున్నారు. కూటమిలోని టీడీపీ, జనసేన ప్రజాప్రతినిధులు చాలా జాగ్రత్తగా ఉండాలని, ప్రధానంగా వివాహేతర సంబంధాల విషయాలు కూటమి ప్రభుత్వాన్ని ఇబ్బందికరంగా మారాయి. ఇటీవల రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ ను లక్ష్యంగా చేసుకోవడంతో పాటు తాజాగా మరొక దేవస్థానం కమిటీ ఛైర్మన్ పై కూడా ఆరోపణలు చేయడం పార్టీ ప్రతిష్ట మంటగలుస్తుందని, ఇటువంటి విషయాలు ప్రజల్లోకి వేగంగా, తొందరగా చొచ్చుకు వెళతాయని అందుకే దీనిపై ఎలా ముందుకు వెళ్లాలన్న దానిపై పవన్, చంద్రబాబు నాయుడులు చర్చించినట్లు సమాచారం. అయితే యాక్షన్ తీసుకుంటే ఎలా ఉంటుంది? తీసుకోకుండా దీనిపై ఎలా ముందుకు వెళ్లాలన్న దానిపై కూడా చర్చ నడిచినట్లు విశ్వసనీయ సమాచారం. కూటమిలో బీజేపీ నేతల జోలికి వెళ్లే ధైర్యం లేక, జనసేన, టీడీపీ నేతలనే వైసీపీ లక్ష్యంగా చేసుకుందన్న అభిప్రాయం కూడా ఈ భేటీలో వ్యక్తమయినట్లు తెలిసింది

# సెమీస్‌కి ముందు భారత జట్టులో కలవరం.. ఫీల్డింగ్‌పై కోచ్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్




**హైదరాబాద్ పెన్ పవర్:** టీ20 వరల్డ్ కప్ చివరి దశకు చేరుకుంది. దీంతో ఇవాళ్టి నుంచి సెమీఫైనల్ పోరు స్టార్ట్ కానుంది. సెమీస్ కి ముందు భారత జట్టు ఫీల్డింగ్‌పై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. ఇది మానసిక సమస్యా? లేక కేవలం ఏకాగ్రత లోపమా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. టీమిండియా బౌలింగ్ కోచ్ మోర్నే మోర్కెల్ ఈ అంశంపై చేసిన వ్యాఖ్యలు వైరల్ అవుతున్నాయి. ఇటీవలి కాలంలో జరిగిన పలు మ్యాచ్ లలో ఇండియన్ టీమ్ సంపూర్ణ ప్రదర్శన చేయలేకపోయింది.. ముఖ్యంగా ఫీల్డింగ్‌లో లోపాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.. కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా వెస్టిండీస్‌తో జరిగిన మ్యాచ్‌లో అభిషేక్ శర్మ రెండు కీలక క్యాచ్‌లను వదిలేశాడు. అలాగే తిలక్ వర్మ కూడా ఒక సులభమైన క్యాచ్ ని వదిలి పెట్టాడు అని పేర్కొన్నాడు. ఎవ్వరూ కూడా కావాలని క్యాచులని వదలరు.. ఫీల్డింగ్‌పై మేము ప్రత్యేకంగా దృష్టి పెట్టాం అని బౌలింగ్ కోచ్ మోర్నే మోర్కెల్ తెలిపారు. ప్రపంచకప్‌కు ముందు నుంచే ఇది మా ముఖ్య అంశాల్లో ఒకటిగా ఉంది. ప్లేయర్స్ కష్టపడి ప్రాక్టీస్ చేస్తున్నారు.. కానీ ఇది మానసిక సమస్యా కాదా అన్నదానికి నేను సమాధానం చెప్పలేనని అన్నాడు. ఈ టోర్నమెంట్ మొత్తంలో భారత్ ఇప్పటి వరకు 13 క్యాచ్‌లు వదిలేసింది.. ఈ మెగా ఈవెంట్ లో ఏ జట్టు కూడా ఇన్ని క్యాచులని వదిలి పెట్టలేదని వెల్లడించాడు. ఫీల్డింగ్ మెరుగుపడాలంటే ప్రత్యేక ప్రణాళిక అవసరమని పేర్కొన్నారు. కీలక ప్రాంతాల్లో సరైన ఆటగాళ్లను నియమించడం ముఖ్యం.. మైదానంలో వేగంగా స్పందించే ప్లేయర్స్ ఉండాలని సూచించాడు. సరైన ఆటగాళ్లను కీలక స్థానాల్లో ఉంచగలిగితే క్యాచ్‌లను ఈజీగా అందుకునే అవకాశం ఉంటుందని టీమిండియా బౌలింగ్ కోచ్ మోర్నే మోర్కెల్ పేర్కొన్నారు. మైదానంలో ప్రతి ఒక్క ఆటగాడు బాధ్యత తీసుకుని కాస్త శ్రమిస్తే ఫలితాలు మారుతాయని చెప్పాడు. రేపు (మార్చి 5న) ముంబైలోని వాంఖెడే వేదికగా భారత్ వర్సెస్ -ఇంగ్లండ్ మధ్య రెండో సెమీఫైనల్ జరగనుంది. కీలక పోరుకు ముందు ఫీల్డింగ్ లోపాలను సరిదిద్దడం టీమిండియాకు అత్యవసరం. మరోవైపు ఇంగ్లండ్ జట్టు ఫీల్డింగ్‌లో అద్భుతమైన ప్రదర్శన చేస్తుంది. టామ్ బాంటన్ ఇప్పటికే 10 క్యాచ్‌లు పట్టగా, గ్లెన్ ఫిలిప్స్ అత్యధిక క్యాచ్‌లు పట్టిన ఆటగాడిగా టోర్నీలో టాప్ లో కొనసాగుతున్నాడు.

# దయచేసి అభిషేక్ శర్మను తప్పించండి.. రవిశాస్త్రి సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్ పెన్ పవర్:** భారత యంగ్ ఓపెనర్ అభిషేక్ శర్మ గత కొంతకాలంగా ఫామ్ లేమితో విమర్శల పాలవుతున్నాడు. టీ20 ప్రపంచకప్-2026 టోర్నీలో అతడి వైఫల్యాలే ఇందుకు ప్రధాన కారణం. ఐసీసీ ర్యాంకింగ్స్ లో నెంబర్--1 టీ20 బ్యాటర్ గా కొనసాగుతున్న ఈ లెఫ్ట్ హ్యాండర్ బ్యాటర్.. కెరీర్లో తొలిసారి వరల్డ్ కప్ ని ఆడుతున్నాడు. సొంతగడ్డపై భారీ అంచనాలతో బరిలోకి అతడు.. ఆడిన తొలి మూడు మ్యాచ్ లో డకౌట్ కావడం తీవ్రంగా నిరాశపరిచాడు. మొత్తంగా ఆరు మ్యాచ్ లని కలిపి అతడు కేవలం 80 పరుగులుమ మాత్రమే చేసిండు.

రేపు (మార్చ్ 5న) ఇంగ్లాండ్ తో జరిగే సెమీ ఫైనల్ కి ముందు భారత జట్టు మాజీ హెడ్ కోచ్ రవిశాస్త్రి, అభిషేక్ శర్మను ఉద్దేశించి సంచలన వ్యాఖ్యలు చేశాడు. వరుస వైఫల్యాలతో అతడు తీవ్ర మానసిక వేదనకు కుంగిపోయి ఉండవచ్చని పేర్కొన్నాడు. అలాంటపుడు తుది జట్టు నుంచి అభిని తప్పించడమే సరైన నిర్ణయం అని చెప్పుకొచ్చాడు. కేవలం నెట్ ప్రాక్టీస్ లో బ్యాటింగ్ తీరును చూసి అంచనాకు రావొద్దని సూచనలు చేశాడు. అతడితో స్పెషల్ గా




మాట్లాడాలి.. మానసికంగా అతడు ఎంత దృఢంగా ఉన్నాడో తెలుసుకునే ప్రయత్నం చేయాలని వెల్లడించాడు. ఒకవేళ తుది జట్టులో అభిషేక్ శర్మను కొనసాగించొద్దు అనుకుంటే.. ఇషాన్ కిషన్ ని ఓపెనర్ గా ఆడించాలని రవిశాస్త్రి తెలిపారు. లోయర్ ఆర్డర్ లో రింకూ సింగ్ ని తీసుకు వస్తే చాలు టీమ్ సెట్ అవుతుందని అన్నారు. అభిషేక్ శర్మ గత సిరీస్ లో ఇంగ్లాండ్ మీద అదరగొట్టిన తీరును మర్చిపోవద్దు.. వాంఖడేలో గతంలో అతడి ప్రదర్శన అద్భుతంగా ఉంది. అక్కడ అతడు వేగంగా సెంచరీలు చేశాడు. కాబట్టి అభిషేక్ శర్మను కొనసాగిస్తే బాగుంటుంది.. ఒకవేళ రింకూను తీసుకురావాలని అనుకుంటే మాత్రం ఓపెనింగ్ జోడీని మార్చాల్సి వస్తుందని రవిశాస్త్రి పేర్కొన్నాడు.

# చరిత్ర సృష్టించిన టీ20 వరల్డ్ కప్.. 500 మిలియన్లు దాటిన వ్యూయర్‌షిప్

**హైదరాబాద్ పెన్ పవర్:** టీ20 ప్రపంచ కప్ 2026 ఫైనల్ దశకు చేరుకుంది. నేటి నుంచి సెమీ ఫైనల్ పోరు కొనసాగనుంది. అయితే ఈ పొట్టి వరల్డ్ కప్ వ్యూయర్‌షిప్ పరంగా చరిత్ర సృష్టిస్తోంది. ఇప్పటి వరకు భారత్‌లో దాదాపు 50 కోట్ల మంది ఈ టోర్నమెంట్ లో జరిగిన మ్యాచులను చూసినట్లు అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) ఛైర్మన్ జై షా ఎక్స్ వేదికగా తెలిపారు. టీ20 ప్రపంచ కప్ చరిత్రలో ఇదే రికార్డు అని వెల్లడించారు. కాగా ప్రస్తుత పొట్టి అత్యంత ప్రేక్షకాదరణ పొందిన ఈవెంట్‌గా మార్చాలనే ఆశయంతో స్టార్ట్ చేసినట్లు పేర్కొన్నారు. భారతదేశంలో ఈ ఈవెంట్‌కు వీక్షకుల సంఖ్య 50 కోట్లు(500 మిలియన్లు) దాటింది అన్నారు. ఇది టీ20 ప్రపంచ కప్ చరిత్రలోనే అత్యధికమని చెప్పుకొచ్చారు. జియో హాట్ స్టార్ వీక్షకుల సంఖ్య 6.05కోట్లకు (60.5 మిలియన్లు) చేరినట్లు తెలిపారు . ఈరోజు నుంచి నాకౌట్ మ్యాచ్‌లు స్టార్ట్ కానున్నాయి. వీటిని కూడా భారత అభిమానులు వీక్షించి.. మరిన్ని రికార్డులు బద్దలు కొట్టాలని ఆశిస్తున్నట్లు ఐసీసీ చెర్మన్ జై షా ఎక్స్‌లో పేర్కొన్నారు. ఈ టోర్నీని ప్రపంచవ్యాప్తంగా మరింత మంది అభిమానులకు చేరువ చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నాం.. ఇదిలా ఉండగా.. ఈరోజు నుంచి సెమీ





ఫైనల్స్ ప్రారంభం అవుతున్నాయి. సాయంత్రం కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా సౌతాఫ్రికా వర్సెస్ -న్యూజిలాండ్ మధ్య తొలి సెమీస్ జరగనుంది. అలాగే రేపు (మార్చి 5న ) ముంబైలోని వాంఖడే స్టేడియం వేదికగా భారత్ వర్సెస్ -ఇంగ్లండ్ సెమీ ఫైనల్స్ 2లో పోటీ పడబోతున్నాయి. ఈ మ్యాచ్‌లలో గెలిచిన టీమ్స్ ఫైనల్‌కు అర్హత సాధిస్తాయి. మార్చి 8 (ఆదివారం) అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియం వేదికగా ఫైనల్ మ్యాచ్ జరగనుంది. అయితే నాలుగు క్రికెట్ టీమ్స్ ఫైనల్ ట్రోఫీ కోసం తీవ్రంగా పోరాడుతుండగా అభిమానుల్లో ఉత్కంఠ పెరిగింది. నాకౌట్ దశలో మ్యాచ్‌లు మరింత ఉత్కంఠభరితంగా ఉండే అవకాశం ఉంది. దీంతో వ్యూయర్‌షిప్ గణంకాలు మరింత పెరిగే అవకాశం ఉందని ఐసీసీ వర్గాలు భావిస్తున్నాయి. టోర్నమెంట్ తుది ఘట్టానికి చేరుకుంటున్న వేళ అభిమానులు ఉత్సాహంగా, డిజిటల్ వేదికల ద్వారా ఈ వరల్డ్ కప్ టోర్నమెంట్ కి అపూర్వ స్పందన లభించడంతో చరిత్ర నిలిచిపోనుంది.



షాలినీ పాండే నేచురల్ బ్యూటీ ఫోకస్

# హీరోగా తొలి ప్రయత్నంలో బ్లాక్ బాస్టర్ సక్సెస్ అందుకున్న డైరెక్టర్స్ వీళ్లే!





సినిమా ఇండస్ట్రీలో ఒక్కోసారి ఊహించని మలుపులు చోటుచేసుకుంటాయి. యాక్షన్ అని చెప్పే దర్శకులే మేకప్ వేసుకుని కెమెరా ముందుకు వచ్చి హీరోలుగా మారడం మనం చూస్తూనే ఉంటాం. అయితే, డైరెక్షన్ సీటు వదిలి హీరోగా అదృష్టాన్ని పరీక్షించుకుని, మొదటి సినిమాతోనే బాక్సాఫీస్ దగ్గర బ్లాక్‌బస్టర్ హిట్లు కొట్టిన కొందరు టాలెంటెడ్ దర్శకుల గురించి మీకు తెలుసా? మెగాఫోన్ పట్టిన చేతులతోనే మెగా హిట్లు కొట్టి హీరోలుగా సెటిల్ అయిన ఆ స్టార్ డైరెక్టర్ల సక్సెస్ స్టోరీస్ ఇప్పుడు చూద్దాం..

### క్రేజీ కాన్సెప్ట్‌లతో కట్టిపడేసిన యంగ్ డైరెక్టర్స్:

ప్రస్తుత తరం దర్శకుల్లో ప్రదీప్ రంగనాథన్ పేరు మారుమోగిపోతోంది. 'కోమాలి' సినిమాతో డైరెక్టర్‌గా సత్తా చాటిన ఈ కుర్రాడు, తన రెండో సినిమా 'లవ్ టుడే'తో హీరోగా మారిపోయాడు. యువతకు కనెక్ట్ అయ్యే కథతో వచ్చి బాక్సాఫీస్‌ను షేక్ చేసి ఓవర్‌నైట్ స్టార్ అయ్యాడు. ఇక మన తెలుగు డైరెక్టర్ తరుణ్ భాస్కర్ కూడా 'పెళ్లి చూపులు'తో సెన్సేషన్ క్రియేట్ చేసి, ఆ తర్వాత 'మీకు మాత్రమే చెప్తా' సినిమాతో హీరోగా ఎంట్రీ ఇచ్చి మంచి విజయాన్ని అందుకున్నాడు. వీరు కేవలం డైరెక్షన్‌లోనే కాదు, యాక్టింగ్‌లో కూడా తమదైన మార్క్ చూపిస్తూ యూత్‌లో భారీ క్రేజ్ సంపాదించుకున్నారు.

### లెజెండరీ దర్శకుల సంచలన అడుగులు:

ఒకప్పుడు డైరెక్టర్‌గా కల్ట్ క్లాసిక్ సినిమాలు తీసిన ఉపేంద్ర, ఎస్.జె. సూర్య వంటి వారు హీరోలుగా మారి సృష్టించిన ప్రభంజనం అంతా ఇంతా కాదు. కన్నడ ఇండస్ట్రీలో తన మార్క్ డైరెక్షన్‌తో షేక్ చేసిన ఉపేంద్ర, అప్పట్లో 'ఎ' సినిమాతో హీరోగా మారి సెన్సేషనల్ హిట్ అందుకున్నారు. ఇప్పటికీ ఆ సినిమా ఒక ట్రెండ్ సెట్టర్. అలాగే తమిళంలో 'వాలి', 'ఖుషి' వంటి బ్లాక్‌బస్టర్లు తీసిన ఎస్.జె. సూర్య, 'న్యూ' అనే సినిమాతో హీరోగా మారి తన విలక్షణ నటనతో అందరినీ ఆశ్చర్యపరిచారు. ఇక రీసెంట్‌గా అభిషన్ జీవింత్ 'టూరిస్ట్ ఫ్యామిలీ' తర్వాత 'జీవింత్ విత్ లవ్' చిత్రంతో హీరోగా మారి తొలి సినిమాతోనే మంచి విజయాన్ని తన ఖాతాలో వేసుకున్నారు.

### వారి సక్సెస్ సీక్రెట్ ఇదే:

ఈ డైరెక్టర్లందరూ హీరోలుగా సక్సెస్ అవ్వడానికి ప్రధాన కారణం వారికి సినిమాపై ఉన్న ఇష్టం. కథలో ఏ ఎమోషన్ పండుతుందో, ఆడియన్స్‌కి ఏం కావాలో వారికి బాగా తెలుసు. అందుకే వారు హీరోలుగా మారినప్పుడు పాత్రల్లో పరకాయ ప్రవేశం చేసి ఆకట్టుకుంటున్నారు. ఇక వీరు కేవలం ఒక్క సినిమాకే పరిమితం కాకుండా హీరోలుగా వరుస అవకాశాలు అందుకుంటూ, అటు డైరెక్షన్‌ను ఇటు యాక్టింగ్‌ను బ్యాలెన్స్ చేస్తున్నారు. డైరెక్టర్ విజన్ కలిగిన హీరోలు కాబట్టే వీరి సినిమాలు నాచురల్ కు దగ్గరగా ఉంటూ బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపిస్తున్నాయి.

దర్శకత్వం వహించడం ఒక ఎత్తు అయితే, కెమెరా ముందు నటిస్తూ మెప్పించడం మరో ఎత్తు. కానీ ఈ టాలెంటెడ్ డైరెక్టర్లు ఆ రెండు పడవల ప్రయాణాన్ని సక్సెస్ ఫుల్ గా సాగిస్తున్నారు. అటు మెగాఫోన్ పట్టినా.. ఇటు మేకప్ వేసినా.. వారి లక్ష్యం మాత్రం ప్రేక్షకులను అలరించడమే.



ఆశు రెడ్డి యొక్క అత్యంత ఆకర్షణీయ మైన మూమెంట్స్

Printed By Published By Gantyada Apparao On Behalf Of Gantyada Apparao, Printed At Sri Sai Ganga Printers And Publishers, Flat No : 504, Bharat Towers, 5th Lane Dwarakanagar, Visakhapatnam, Andhra Pradesh - 530016, And Published At 1-17-1, Badeti Ramana Street, Near Mla House, 30th Word, Thadepalligudem , Editor Gantyada Apparao. PRGI Registration No. "APTEL/25/A2834, E-Mail : Editorpenpower@Gmail.Com, Mobile: 9059465965